


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శనివారం 25 అక్టోబరు 2025 పేజీలు 8


# చేతికొచ్చిన పంట వర్షార్పణం

**600 ఎకరాల్లో దెబ్బతిన్న పత్తి పంట - కోటిన్నర వరకు నష్టపోయిన రైతులు**

**తానాచింతల్లో నీట మునిగిన పత్తి పంట**

**ఉమామహేశ్వరపురంలో నేలకొరిగిన బంతిపూల తోట**

**త్రిపురసుందరిపురంలో తడిసి మొలకెత్తిన సజ్జ**

**తానాచింతల, బసిరెడ్డిపల్లె, కొత్తూర్తు రైతులకు నష్టం**



దర్శి, మేజర్‌న్యూస్: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే సమయంలో నేల పాలయ్యింది. భారీ వర్షాల కారణంగా దరిశి మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. 600 ఎకరాలలో పత్తితీత సమయంలో వర్షం కారణంగా మొలకెత్తింది. కొంతమేర రంగు మారింది. కొన్ని పొలాల్లో నీరు నిల్వ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బసిరెడ్డి పల్లె, తానాచింతల, కొత్తూరు గ్రామాలలో పత్తి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ మూడు గ్రామాలలో సుమారు 600 ఎకరాల పత్తి పంట దెబ్బతింది. మొదటితీతలో ఎకరాకు మూడు క్వింటాలు వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం పత్తి క్వింటా సుమారు 7 వేల వరకు ధర పలుకుతుంది. ప్రస్తుతం ధర ప్రకారం కోటిన్నర వరకు రైతులకు నగదు చేతికందేది.



త్రిపురసుందరిపురంలో రైతులు సజ్జ పంటను కోసి కళ్ళల్లో ఆరబోసుకున్నారు. భారీ వర్షంతో అవి తడిసి రంగు మారాయి. దీంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ముండ్లమూరు మండలంలోని ఉమామహేశ్వరపురం గ్రామంలో బంతిపూల తోట నేలకొరిగింది. సుమారు 50 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు తెలిపారు ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## పేదల ఇంటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజలకు మేలు చేయాలనే సీఎం చంద్రబాబు కృషి**

**గృహ నిర్మాణంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లే కీలకం**

**అర్హు లందరినీ నిబంధనల మేరకు ఎంట్రీ చేయాలి**

**సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రతి పేద కుటుంబం తలదాచుకునే ఇల్లు నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. శుక్రవారం మార్టూరు, ఇంకొల్లు, చిన్నగంజాం మండల పరి షత్ కార్యాలయాల్లో హౌసింగ్ విభాగాధికారులతో ఎమ్మెల్యే ఏలూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వం

మిగతా 8లో



## తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థిని

**ప్రత్యేక వైద్యం చేయించి ప్రాణాలు కాపాడిన మంత్రి డాక్టర్ స్వామి**

**సీఎం చంద్రబాబు, మంత్రి స్వామికి తల్లితండ్రుల కృతజ్ఞతలు**

టంగుటూరు, మేజర్‌న్యూస్ : డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినికి మంత్రి చొరవతో వైద్యం చేయించి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే... నెల్లూరు జిల్లా రాపూరు ఎస్సీ బాలికల హాస్టల్‌లో 6వ తరగతి విద్యార్థిని ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైంది. హాస్టల్ వార్డెన్, సిబ్బంది గూడూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న మంత్రి స్వామి తిరుపతి జిల్లా కలెక్టర్, డాక్టర్లతో మాట్లాడి విద్యార్థినిని తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌లో చేర్పించి ప్రత్యేక వైద్యం చేయించారు. ప్రస్తుతం విద్యార్థిని ప్రాణాపాయస్థితి నుంచి కోలుకుని ఆరోగ్యం నిలకడగా ఉంది. మరికొద్ది రోజుల్లో విద్యార్థినిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి విద్యార్థిని,

మిగతా 8లో

## శ్రీ గుంటిగంగమ్మ అన్నదాన సత్రం ప్రారంభించిన ఎంపి మాగుంట, గొట్టిపాటి లక్ష్మీ





తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పుగంగవరం పంచాయతీ సోమవరప్పాడులో శుక్రవారం శ్రీ గుంటి గంగమ్మ దేవస్థానం వద్ద అన్నదాన సత్రం ట్రస్ట్ - చైర్మన్ కొసనా గురుబ్రహ్మం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అన్నదాన సత్రాన్ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావులు ప్రారంభించారు. ముందుగా శ్రీ గుంటి గంగమ్మ ఆలయ పూజారి కామేశ్వరశర్మ, అమ్మవారి పూజారి బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకొని తదుపరి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి సీనియర్ నాయకులు మానం రమేష్‌బాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, తూర్పుగంగవరం గ్రామ ఉప సర్పంచ్ వై.కాసిరెడ్డి రాయుడు, నక్కా శ్రీకాంత్, యాడిక శ్రీకాంత్ రెడ్డి, సానే సురేష్, మాజీ చైర్మన్ సానే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీనరేజ్ వసూళ్లు ప్రారంభించిన ఏఎంఆర్ సంస్థ



## ముదిగొండ వాగులో డైట్ విద్యార్థి గల్లంతు

**జాతీయ విపత్తుల బృందం ముమ్మర గాలింపు చర్యలు**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఆర్డీవో**




8 లో...




## వేమూరులో జెబి స్కూలు త్వరలో తెరిపిస్తాం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరులోని జె బి ప్రభుత్వ పాఠశాలను పనులు పూర్తిచేసి త్వరలో తీర్పించే విధంగా చేస్తామని ఎమ్మెల్యే నక్క ఆనందబాబు విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. పాఠశాల పునర్నిర్మాణం పేరుతో గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల పనులు పూర్తి చేయలేదు ఇందులో చదువుతున్న విద్యార్థులు మరి కొంత దూరంలో ఉన్న వేరే పాఠశాలలో తరగతులకు హాజరవుతున్నారు, పాఠశాల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా అందులో తరగతులు కొనసాగించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకొకక పోవటంతో ఆ ప్రాంత విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆనందబాబు శుక్రవారం ఆ పాఠశాలను సందర్శించి పూర్తి చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే చిన్నచిన్న మరమ్మతులు తృతీయ పూర్తిచేసి పాఠశాల ప్రారంభించే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఆయనతోపాటు ఎంఈఓ వెంకటేశ్వర్లు టిడిపి నాయకులు విజయబాబు ఉపాధ్యాయులు ఉన్నారు.



## ఘనంగా వేములపల్లి పుట్టినరోజు వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆ పన్నులను ఆదుకోవడంలో వేములపల్లి రవికిరణ్ ఎల్లప్పుడూ ముందుంటారని అమృతలూరు మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ అన్నారు. శుక్రవారం లక్ష్మి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అధినేత వేములపల్లి రవికిరణ్ జన్మదినం సందర్భంగా వెల్లటూరు గ్రామం నందలి చెన్నకేశవ కాలనీ లో ఏర్పాటు చేసిన రవికిరణ్ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రత్న ప్రసాద్ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా 200 కుటుంబాలకు హాట్ టిఫిన్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్లటూరు గ్రామ సర్పంచ్ బొజ్జా రవి,కాట్రగడ్డ గోపాల్,కొల్లి రమేష్ చౌదరి,వాకా వెంకటనారాయణ,అమర్తులూరి హరి, తటవర్తి శేఖర్,రమేష్, వంశీ,రవీంద్ర, రాజేష్,శ్రీను,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కృష్ణకిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో మునగనూరి అనంతరంగయ్య, వరలక్ష్మిదేవి కుమారిని వివాహం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని వధూవరులు మణిదీప్, రోషిణిలను ఆశీర్వదించారు. వీరితోపాటు దుత్త బాల ఈశ్వరయ్య, భవనాసి రామాంజనేయులు, ఎలిశెట్టి వెంకటప్ప, రామచంద్రరావు, మునగనూరి సత్యనారాయణ, పట్టణ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: నరసరావుపేట పట్టణంలోని వి.వి.ఆర్. గ్రాండ్ నందు అమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ధనలక్ష్మిల కుమారుడు వివహ మహో త్సవానికి హాజరై నూతన వధూవరులు చరణ్ రెడ్డి, స్రవంతిలను గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆశీర్వదించారు. కార్యక్రమంలో నాయకలు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: ఎమ్మెల్యే





వేమూరు(భట్టిప్రోలు)మెజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన వరి పంట పొలా లను శుక్రవారం మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు పరిశీలించారు. జంపని బూతుమల్లి గ్రామాల్లో నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించారు రైతులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారని గుర్తు చేశారు, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,తహసిల్దార్ సుశీల,మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్, వేమూరి శేషుబాబు,చావలి సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు,షేక్ అనీఫ్, బండారు సూరిబాబు, వట్టిప్రోలు యోబు,పలువురు రైతులు పాల్గొన్నారు.





## అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

రేపల్లె మేజర్‌న్యూస్: అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కోరారు శుక్రవారం ఇసుకపల్లి అయ్యప్ప స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సులు నిండుగా ఉంటాయని మాల ధరించిన ప్రతి స్వామికి డిసెంబర్ ఐదో తారీకు వరకు మధ్యాహ్నం పూట అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు స్వామి వారి ఆశీస్సులు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందుతున్నాయని రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రతి పౌరుడు సుఖసంతోషాలతో ఆనందంగా తమ జీవితాలను గడుపుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్వాములు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట పొలాలలో నీరు వెళ్లే విధంగా చూసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రైతు ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా పంట ముంపుకు గురైందని ఆ నీరు వెళ్లే విధంగా చూసుకోవాలని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం మండలంలోని సింగుపాలెం పోతుమేరక వడ్డీ వారి పాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ రెవెన్యూ వారు అధిక వర్షాలు వలన ముంపుము గురైన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి రైతు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించాలని తెలిపారు. పోతుమేరక వద్ద ఉన్న బడే కాలువ దగ్గర ఉన్న పొలాలను చూసి అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వాళ్ళ సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో నుంచి నీటిని బయటకు పంపించుకోవాలి అలాగే వరి పంటలో నీరు బయటకు పంపించిన తదుపరి ఎకరానికి 30 కిలోల యూరియా 15 కిలోల పొటాష్‌ను పైపాటగా వెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె పెదలంక రాంబాబు గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న అతి భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాలలో రోడ్లు, డొంకలు, కుంటలుపై వర్షపునీరు నిండి ప్రవహిస్తున్న అవి ప్రజలకు అసౌకర్యార్థం, మరియు ఇబ్బందిగా మారడంతో మండల కేంద్రం నిజాంపట్నం పంచాయతీలో రహదారులన్నీ వర్షపు నీరు నిండి రోడ్లు పై ప్రవహిస్తున్నాయి. నిజాంపట్నం పంచాయితీలో డ్రైనేజ్ కాల్వలు లేకపోవడంతో వర్షపు నీరు మరియు మురుగునీరు కలిసి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమారస్వామి గ్రామంలోని వర్షపు నీరు ఎక్కడెక్కడ నిలిచిపోయి ప్రజలకు ఆటంకంగా ఏర్పడ్డాయే వాటిని వెంటనే తొలగించాలి ఆదేశించడంతో. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తన సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులతో జెసిపి సహాయంతో రోడ్డుకు ఇరువై పులా సైడ్ కాల్వలు తవ్వి వర్షపు నీటిని బయ టకి పంపే ఏర్పాటు చేస్తున్నారు. ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి పనులను పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమం లో ఈవో ఎం .శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది,పారిశుద్ధ కార్మికులు, పాల్గొన్నారు.



## క్షతగాత్రులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి


ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు దుర్ఘటనలో గాయపడిన పవన్, భార్గవ్ కుటుంబాలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు గురువారం రాత్రి పరామర్శించారు. గాయపడిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు.



## గాయపడిన వారిని పరామర్శించిన ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు దుర్ఘటనలో గాయపడిన పవన్, భార్గవ్ కుటుం బాలను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. గాయపడిన వారితో ఎంపీ వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారి కుటుంబ సభ్యులకు స్వయంగా ఎంపీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దుర్ఘటన చాలా బాధాకరమని, వారి కుటుంబానికి ఎప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## అనిల్ ప్రభు స్వదేశ ఆగమనం శుభాకాంక్షలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: అమెరికాలో రెండు వారాలు అక్కడి చర్చిల్లో వాక్య సందేశాలు చేసి ఆనేకులను క్రీస్తులో బల పరచి దైవ పరిచర్య ముగించుకుని భారత దేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా రెవ.బి.అనీల్ ప్రభు స్వదేశా గమన శుభాకాక్షలు తెలియ చేస్తున్న వారు రెవ. బి.సత్యవతి అనిల్ ప్రభుకుమారులు,కుటుంబసభ్యులు, భట్టిప్రోలు క్రీస్తు లూథరన్ సంఘం కాపరి రెవ.దాసరి. రవీంద్ర వర్మ, సంఘం పెద్దలు,సంఘ స్తులు, సెయింట్ మాథ్యూస్ లూథ రన్ ఐ.ఎల్ టి.డి.కాలని(చీరాల)సంఘ విశ్వాసులు, స్నేహితులు,శ్రేయో భిలాషులు.

# భైరవకోన జలఉధృతిని పరిశీలించిన ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన జల పాతం వద్ద అదేవిధంగా దేవస్థానాలు, రహదారుల కల్వర్టుల జలప్రవాహాన్ని కనిగిరి ఆర్డీఓ జి.కేశ వర్ధనరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా జలపాతం వీక్షించి ఉధృతంగా ప్రవహిస్తున్న ందున భైరవకోనకు పర్యాటకులు భక్తులు రాకుండా ప్రమాదాలు జరగకుండా ప్రత్యేకంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా రహదారుల వెంబడి కల్వర్టుల వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉంటున్నందున ఏ.కొత్తపల్లి, భైరవకోన ముఖ ద్వారం వద్ద చెక్‌పోస్టు ఏర్పాటుచేసి ఎవరినీ లోపలికి అనుమతించకుండా చూడాలని అధికారులు, దేవస్థానం సిబ్బంది ప్రమాదాలు జరగకుండా నిరంతర పర్య వేక్షణ చేసి వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు భక్తులు, పర్యాటకులు ప్రవేశించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు దేవస్థానం సిబ్బందికి ఆర్డీఓ సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ కేశవర్ధనరెడ్డి వెంట తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, యంపీడిఓ ప్రతాప్‌రెడ్డి, యస్ఐ వెంకటేశ్వర నాయక్, ఆర్ఐ యం.సురేష్ రెడ్డి, వీఆర్వో షరీఫ్, రెవెన్యూ సిబ్బంది, దేవస్థానం అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## కళామిత్రమండలి 19వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని యన్‌టి ఆర్ కళాక్షేత్రంలో నవంబర్ 2వ తేదీన జరుగనున్న కళామిత్రమండలి 19వ వార్షికోత్సవ వేడుకలు, స్వర్గీయ మండలి వెంకట కృష్ణాంతావు శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఎం.పి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు, అవార్డ్స్ కమిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి తేళ్ళ అరుణలతో పాటు నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా. నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ కవి యు.వి.రత్నం, నాళం నరసమ్మ, యువ కవయిత్రి బీరం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వరదలతో నెమలిగుండ్ల రంగస్వామి దర్శనం నిలిపివేత

రాచర్ల, మేజర్‌న్యూస్: రాచర్ల మండలంలోని జెపి చెరువు యందు వేంచేసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి దేవస్థానం ఇటీవల భారీగా వర్షాలు పడుతున్న కారణంగా గుండం బాగా పొంగిపొర్లుచున్న కారణంగా దేవస్థానమునకు వెళ్ళు మార్గంలో గల రెండు వంతెనలపై వరదనీరు ప్రవహించడం వల్ల భక్తులకు దర్శనం నిలుపుదల చేయడమైనదని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.నాగయ్య తెలిపారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాలు పరిశీలన



బేస్తవారిపేట,మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా గత మూడు రోజులుగా బేస్తవారిపేట మండలంలోని పలు ప్రాంతాలలో విపరీతంగా కురిసిన వర్షాల ద్వారా బెస్తవారిపేట నుండి చిన్న కంభం వెళ్లే దారిలో గల ఉప్పు వాగు ప్రమాదకరంగా మారడంతో జితేంద్ర, రవీంద్రారెడ్డి అక్కడ పరిస్థితులను పరిశీలిం చడం జరిగింది. తదుపరి బేస్తవారిపేట మండలం లోని సింగరపల్లి గలిజేరుగుల్లలోని పలు ప్రాంతాల్లోని పలు చెరువులు పరిశీలించి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

# సర్వీసు ఉపాధ్యాయులను టియుటి నుంచి మినహాయించాలి




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవచూపి సర్వీసులో నున్న ఉపాధ్యాయులకు టెట్ లేకుండా చూడాలని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం మార్కాపురం డివిజన్‌శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ఇటీవల ఎన్.సి.టి.ఈ సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిర్వహించాలని వివిధ రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిందని, దానికి అనుగుణంగా ప్రభుత్వాలు నోటిఫికేషన్ జారీ చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే 24సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారు తప్పనిసరిగా టెట్ రాయా లని నిబంధన కేంద్ర ప్రభుత్వం పెట్టిందన్నారు. దీనిపై సీనియర్ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం సర్వీసులో ఉన్నా ఉపాధ్యాయులకు టీయూటీ నుండి మినహాయించాలని అన్నారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం టిఎన్‌యుఎస్ మార్కాపురం గౌరవ అధ్యక్షులు బాలగురువులు, అధ్యక్షులు రెహమాన్, ప్రధానకార్యదర్శి మండ్ల శ్రీనివాసులు, సహా కార్యదర్శులు ప్రసాద్, రామకృష్ణ, బురాని పీరా, ముర్తుజా ప్రకటనలో తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అధికారులు శుక్రవారం రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. నాలుగో పారిశుద్ధ్య డివిజన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కే వెంకటేశ్వరరావు పాల్గొని కార్మికులకు ఈకోట్లను అందజేశారు. ఈ సంద ర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికులు వర్షంలో తడుస్తూ విధులు నిర్వహి స్తున్నారని,దీంతో వారికి జలుబు, జ్వరం లాంటివి వస్తున్నాయని తెలిపారు. కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని వారికి రెయిన్ కోట్లు అందిస్తు న్నామని పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. కార్మికులు ప్రజలతో బాధ్యతతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, ఇన్స్పెక్టర్ సుబ్బయ్య, టిడిపి కార్పోరేటర్ దాచర్ల రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముప్పవరం ఫ్లైఓవర్‌పై డివైడరు ఢీకొన్న కారు



పంగులూరు, మేజర్‌న్యూస్: స్కార్పియో కారు డివైడర్ను ఢీకొన్న ఘటన పంగులూరు మండలంలోని ముప్పవరం జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై శుక్రవారం ఉదయం ప్రమాదం జరిగింది. తిరుపతి నుండి విజయవాడ వెళుతున్న స్కార్పియో కారు ఫ్లైఓవర్ పైకి రాగానే, టైరు పగిలి డివైడర్ను ఢీకొంది. ఈ ప్రమాదం లో కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కారు ముందు భాగం దెబ్బతింది. హైవే అంబులెన్స్ సిబ్బంది ట్రాఫిక్కు కు ఇబ్బంది లేకుండా, వాహనాన్ని పక్కన పెట్టారు.



## కంభం చెరువుకు చేరుతున్న వరద నీరు


కంభం, మేజర్‌న్యూస్: అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు కంభం చెరువుకు చేరుతున్నాయి. రాచర్ల మండలం నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం పక్కన ఉన్న నెమలి గుండం గుండా ప్రవహిస్తున్న గుండ్లకమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ సినగాని పల్లె తురుమెల్ల ఎర్రబాలెం తదితర గ్రామాల సరిహద్దుల గుండా వాగు నీరు కంభంచెరువుకు చేరుతున్నాయి. ఇలాగే రెండు లేదా మూడు రోజులు వర్షాలు కురిసినట్లయితే కంభం చెరువు నిండి అలుగుపారే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. కంభం పోలీసులు మండలంలో పారుతున్న వాగుల వద్దకు వెళ్లి అక్కడ పరిస్థితులను గమనించి ఆయా గ్రామ ప్రజలకు సూచనలు తెలియజేస్తున్నారు.

## యువతిని మోసగించిన యువకుడికి జీవితఖైదు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన దూదేకుల సైదా వలి అనే వ్యక్తికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు గురువారం ఒంగోలు కోర్టు రూ.35 వేలు జరిమానా జీవిత ఖైదు జైలు శిక్ష విధిస్తూ తీర్పించింది. నిందితుడు 2020లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి తల్లితండ్రులను పిలిపించి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చిన ఫలితం కనిపించలేదు. సైదావలి తల్లిదండ్రులు ఖాదర్ వలీ, కాశమ్మ యువతి కులాన్ని సాకుగా చూపించి పెళ్ళికి ఒప్పుకోలేదు. దీంతో వారికి కోర్టు ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది.


## గలిజేరుగుల్ల చెరువు కట్ట తెగిపోవడంతో విపరీతంగా ప్రవహిస్తున్న నేరెళ్ల వాగు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని గలిజేరుగుల్ల చెరువు కట్ట తెగిపోవడంతో చెన్నుపల్లి నుండి గలిజేరు గుల్ల మధ్య నేరెళ్ల వాగు విపరీతంగా ప్రవహిస్తుంది గలిజేరు గుళ్ళ నుండి చెన్నుపల్లికి వెళ్లే మార్గం పూర్తిగా జలమయమైయి రాకపోకలు స్తంభించాయి. మండల అధికారులు అల్పపీడనం వలన కురుస్తున్న వర్షాలకు భారీగా పలు వాగులు ప్రవహిస్తూ ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులకు తెలియపరచాలన్నారు.

## మొక్కజొన్న పంటపై రైతులకు అవగాహన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ కోత దశలో ఉన్న మొక్క జొన్న పంటను, కోసిన కళ్ళలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రస్తుతం తుఫాన్ ప్రభావం ఉన్నందున వారం రోజుల వరకు కోతలు కోయవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జయ ప్రకాష్ రావు, విఏఏ మాధురి, రైతులు పాల్గొన్నారు.



# పోలియోను అంతం చేయడమే అందరి లక్ష్యం

సూర్య ప్రతినిధి బాపట్ల




పోలియోను అంతం చేయడమే అందరి లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పోలియో వ్యాక్సిన్ ఐదు సంవత్సరముల లోపు పిల్లలు అందరికీ వేయించాల్సిన ఆవశ్యకతను వివరించారు. జిల్లాలోని ప్రతి సచివాలయం పరిధిలో నెలలో 8 వ్యాక్సినేషన్ సైట్లు ఏర్పాటు చేయడమైనది అని, ఆ సైట్ లలో ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు పుట్టిన వెంటనే ఒక మోతాదు, ఒకటిన్నర నెల, రెండున్నర నెల ,మూడున్నర నెల లోను, 16 నెలలు నిండిన తరువాత ఒక మోతాదు, ఐదు సంవత్సరములకు ఒక మోతాదు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 2008 తర్వాత పోలియో కేసులు నమోదు కాలేదని అలాగే 2014 నుండి భారత దేశంలో ఒక్క పోలియో కేసు కూడా రానందువలన పోలియో రహిత భారత దేశంగా ప్రకటించారని అన్నారు. మన ప్రక్క దేశాలైన ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్లలో పోలియో కేసులు వస్తుందోవలన 2024 వరకు పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ , జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పద్మావతి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబి నివారణ అధికారి డాక్టర్ వి .సోమ్లా నాయక్, ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్. ప్రవీణ్, వైద్య ఆరోగ్యశాఖలోని ఇతర కార్యక్రమాల అధికారులు పాల్గొన్నారు.





# ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్డులోని పోలేరమ్మ దేవ స్థానం ఎదురుగూగా పి.ఆర్.ఫుడ్ కోర్ట్‌ను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయ కులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపా రావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి-సుబ్బారావు, దర్శి మండల ఎమ్.ఆర్.ఓ శ్రవణ్ కుమార్, దర్శి మున్సి పల్ కమిషనర్ మహేష్, నియోజకవర్గంలోని టిడిపి నాయ కు లు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పి. ఆర్.ఫుడ్ కోర్ట్ యాజమాన్యం నక్క రంగా, పార్టనర్స్ గొట్టి పాటి లక్ష్మీ, లలిత్ సాగర్‌ల దంపతులను, సన్మానించారు.

# గిరిజనుల అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనుల సమస్యల అర్జీలను వెంటనే పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శు క్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రతి నెల 4 వ శుక్రవారం ప్రత్యేకంగా జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనల సమస్యల కు సంబంధించి నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీఓ పి.గ్లోరియా లతో కలసి విభిన్న ప్రతిభావంతులు మరియు గిరిజనల సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభా వంతులు మరి యు గిరిజనుల అందజేసిన సమస్యల అర్జీలను పరిశీ లించి వెంటనే పరిష్కారం చేయాలని సం బంధిత అధికా రులను ఆదేశించారు. విభిన్న ప్రతిభా వంతులు మరియ గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 4 వ శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పకుండా హాజరు కావాలని,హాజరు కానీ అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి కొన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కాకపోవడంతో గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి మరియు జిల్లా విభిన్న ప్రతిభావంతులు మరియు సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ అధికారిణి పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డియం , హెచ్ ఓ డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పి డి.విజయలక్ష్మి, సిపిఓ రాజు, ఇంచార్జి పి డి.డిఆర్డీఏ లవన్న,జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ,పి డి రాధా మాధవి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: దరిశిలో జరిగినపలు శుభ కార్య క్రమాలలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. లంకోజనపల్లి రోడ్డులో శుక్రవారం టిడిపి నాయకులు మాదపాకుల రామమూర్తి – సావిత్రిల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటే శ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా తదితరులు పాల్గొన్నారు. అద్దంకి పట్నంలోని ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగిన అశోక్, మనీషా నిశ్చితార్థ వేడుకలలో గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ లలిత సాగర్ దంపతులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. శివరాంపురం మాజీ ఎంపీటీసీ గాడి పత్రి లక్ష్మీనారాయణ నాయ కులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల





డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని తెలియని, లింకులను క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా 24 వ తేదీ శు క్రవారం రోజున బాపట్ల పట్టణంలోని బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కాలేజ్ నందు విద్యార్థినులకు సైబర్ నేరాలు వాటి పర్యవసానాలు వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినులకు అతి సరళంగా అర్థమయ్యే విధంగా విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశలో నుండే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరస్తుల వ్యవహార శైలి పట్ల అవగాహన కలిగి ఉండాలని, తద్వారా వారు అనేకులకు అవగాహన కల్పించగలుగుతారని, ఈ క్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు అయితే మరింత త్వరగా విషయ పరిజ్ఞానం పొందుతారని అందుకే జాతీయ హోం శాఖ వారు నిర్వహిస్తున్న జాతీయ సైబర్ నేరాల భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎంచుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి విద్యార్థినుల చేత ఆన్లైన్లో సైబర్ నేరాల మీద అవగాహనకు సంబంధించిన ప్రతిజ్ఞను చేపించి ఈ ప్రతిజ్ఞ చేయడంలో భాగస్తులైన విద్యా ర్థులు అందరికీ బాపట్ల పోలీస్ విభాగం నుండి సర్టిఫికెట్లను కూడా జారీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమ ంలో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ డి. వెంకయ్య చౌదరి , ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, బాపట్ల డి.ఎస్.పి రామాంజనేయులు, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ , బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ రాంబాబు, సైబర్ క్రైమ్ సెల్ ఇన్స్పెక్టర్ టి. శ్రీకాంత్ , 300 విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నకిలీ మద్యం నివారణకు చర్యలు: ఎమ్మెల్యే

చీరాల మేజర్ న్యూస్ నాణ్యమైన మద్యం విక్రయాలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. ఎక్సైజ్ శాఖ రూపొందించిన సురక్షా యాప్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను శు క్రవారం చీరాల గడియార స్తంభం వద్ద అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ప్రతి మద్యం సీసా క్యూఆర్ కోడ్ ఆధారంగా ధ్రువీకరించాల్సిందే అన్నారు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా నకిలీ మద్యాన్ని సులువుగా గుర్తించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే.హేమంత నాగరాజు, DPEO(FAC), బి%.వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతానికి కెఎస్ఎస్ సభ్యులు కృషి చేయాలి: బొబ్బూరి రమేష్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామస్థాయిలో టిడిపి బలోపేతానికి కృషిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ లోని టిడిపి జనసేన బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కుటుంబ సాధికార సభ్యులు ఇంటింటికి తీసుకువెళ్లి టిడిపి బలోపేతానికి కృషిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పలువురు నాయకులు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలమేరకు మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వి.బైలు, చెన్నపునాయునిపల్లె, డిజిపేట, బోయమడుగుల పంచాయతీలలో కెఎస్ఎస్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15నెలల కాలంలో రాష్ట్రప్రజలకు సూపర్ సిక్స్ పథకాలైన తల్లికివందనం,అన్నదాత సుఖీభవ, మెగా డియస్సీ, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, ఉచిత ఇసుక విధానం తదితర పథకాలను అన్నివర్గాల ప్రజలకు అమలుచేసి ప్రజాసంక్షేమానికి కృషిచేస్తున్నట్లు అదేవిధంగా రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని కెఎస్ఎస్ సభ్యులు తమ పరిధిలో 60మంది ఓటర్లకు తెలియజేసి టిడిపికి గ్రామాలను కంచుకోటలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, సొసైటీ అధ్యక్షుడు చెరుకుపల్లె వెంకటరెడ్డి, వెంకట కొం డయ్య, గోదాసు జయరాములు, పావలి తిరప తయ్య, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, సారె వెంకటసుబ్బయ్య, జమకాల బ్రదర్స్, యాకోబు, వెంకటనారాయణ, యన్.మహాలక్ష్మయ్య, కె.యేసురత్నం, తిరపతయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, ఏ.మహాలక్ష్మయ్య, వై.సీతారామయ్య, రమణారెడ్డి, వి.ప్రసాద్, పఠాన్ ఖాజా, బి.వెంకటేశ్వర్లు, నాగభూషణం, పలువురు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అడివి పంచాయతీ పరిధిలో బహిరంగ వేలం

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలోని సూర్యలంక బీచ్ నందు యాత్రి కుల సౌకర్యార్థం ఏర్పాటు చేయు నీడ గొడుగులు, మరి యు సామాన్లు భద్రపరచు గదికి నేడు ఉదయం10 గంట లకు వేలం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. ఈ పాట నందు పాల్గొనుటకు ఆసక్తి గలవారు ముందుగా 25000 రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని తెలియజేయడమైనది.




# ఒంగోలులో అమర జవాన్ స్థూపం కోసం స్థలాన్ని కేటాయిస్తాం

## ఎంపి మాగుంటతో కలిసి కలెక్టర్ రాజాబాబును కలిసిన మాజీ సైనికులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: దిప్రకాశం జిల్లా ఎక్స్ సర్వీస్మెన్ వెల్ఫేర్ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితో కలిసి వారు శుక్రవారం ప్రకాశం భవనానికి వచ్చారు. ఎంపి ఈ సందర్భంగా మాజీ సైనికులను కలెక్టరుకు పరిచయం చేశారు. వారి యోగక్షేమాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు నగరంలో రంగరాయుడు చెరువుకు ఈశాన్యం వైపున జాతీయ జెండా పక్కన అమర జవానుల స్మారక స్థూపం నిర్మించేందుకు 100×80 అడుగుల విస్తీర్ణంలో స్థలం కేటాయించాలని కలెక్టరుకు వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టరును కలిసిన వారిలో సంఘం ఏపీ స్టేట్ ఎక్స్ సర్వీస్మెన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ నెప్పల్లి నాగేశ్వరరావు, సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఆలపాటి వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ దశరథ రామయ్య ఉన్నారు.

# క్విస్‌లో ముగిసిన ఎన్‌డిటి టెక్నాలజీ వర్క్ షాప్

## శ్రీ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎన్ డీటీ, ఇన్స్ పెక్షన్ సర్వీసెస్ సంస్థతో ఎంవోయూ

## నైపుణ్యాభివృద్ధిపై మెకానికల్ విద్యార్థులకు శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్, సివిల్ విభాగం ఆధ్వర్యంలో నాన్ డిస్ట్రక్టివ్ వెస్టింగ్ టెక్నాలజీ (ఎన్ డీటీ) టెక్నాలజీపై రెండు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. పుదుచ్చేరికి చెందిన శ్రీ సాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఎన్ డీటీ,ఇన్స్ పెక్షన్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధి అబుల్ కలామ్ ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులకు వివిధ అంశాలపై బోధించారు. ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీసాయి ఇన్ స్టిట్యూట్, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మధ్య వివిధ అంశాలపై అవగాహన కుదిరటంతో ఇరు సంస్థలు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయూ ద్వారా విద్యార్థులకు వివిధ అంశాలపై ట్రైనింగ్, ఉద్యోగ కల్పన తదితర అంశాలు జరగనున్నాయి. ప్రస్తుతం ఈ టెక్నాలజీపై ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, విద్యార్థులకు ఈ అంశాలపై మరింత లోతుగా శిక్షణ ఇచ్చేందుకు, వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు వర్క్ షాప్ నిర్వహించినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి దేవి తెలియజేశారు. విద్యార్థులు రెండురోజుల పాటు ఎన్‌డీటీ టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ పొందారని, ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా వచ్చిందని ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. హనుమంతరావు తెలియజేశారు. శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మెకానికల్ హెచ్ వోడీ డాక్టర్ సమీర్ కుమార్, సివిల్ హెచ్ వోడీ డాక్టర్ జయకృష్ణ, కల్చరల్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణన్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇరు డిపార్ట్ మెంట్లకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు తెలియజేశారు.

# సీతానాగులవరం బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్

## ఎంపిడివో అన్నమ్మ చొరవతో రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు




తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం నుండి మార్కాపురం వెళ్లే ప్రధానరహదారిలో గల సీతానగులవరం బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్యపై వచ్చిన కథనంపై తర్లుపాడు ఎంపీడీఓ అన్నమ్మ వెంటనే స్పందించారు. బ్రిడ్జి పరిసరాలలో రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెరిగిన చెట్ల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై దృష్టి సారించారు. దీంతో ఎంపీడీఓ అన్నమ్మ, ఆదేశాల మేరకు, సిబ్బంది ఏవో బుర్రి చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి టీ. సుభాకర్ బాబు వెంటనే రంగంలోకి దిగారు. ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. చెట్లను తొలగించడం ద్వారా రోడ్డు విస్తీర్ణం పెరిగి, వాహనాల రాకపోకలకు అంతరాయం తొలగిపోయింది. అధికారుల సత్వర చర్యల పట్ల స్థానికులు, వాహన చోదకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్య వల్ల ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా రక్షణ లభించిందని వారు పేర్కొన్నారు. ఎంపీడీఓ అన్నమ్మ తీసుకున్న ఈ చొరవ ప్రజల ప్రయాణ సౌలభ్యం, భద్రతకు ఎంతగానో దోహదపడుతుందని మండల ప్రజలు ప్రశంసించారు.

# ముదిగొండ వాగులో డైట్ విద్యార్థి గల్లంతు

## గిద్దలూరుకు చెందిన కాకి అరవింద్‌గా గుర్తింపు

## గల్లంతైన విద్యార్థి కోసం జాతీయ విపత్తుల బృందం ముమ్మర గాలింపు చర్యలు

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: తుఫాన్ కారణంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో, సరదాగా గడిపేందుకు వెళ్లిన డైట్ విద్యార్థులు ముగ్గురిలో ఒకరు గిద్దలూరు కు చెందిన కాకి అరవింద్ గల్లంతయ్యారు. ఈ సంఘటన చీమకుర్తి మండలంలోని ఎర్రగుడిపాడు తొర్రగుడిపాడు గ్రామాల మధ్య ముదిగొండవాగులో గల్లంతయినట్లు సమాచారం. అందిన సమాచారం మేరకు డైట్ కాలేజీలో టీ.టీ.సిలో సెకండ్ ఇయర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సెలవు కారణంగా సరదాగా గడిపేందుకు పల్లమల్లి ఫైరింగ్ రేంజ్ వద్ద వాటర్ పాలు వద్దకు సరదాగా గడిపేందుకు వెళుతుండగా, ఎర్రగుడిపాడు తొర్రగుడిపాడు కార్నర్లో ఉన్న ముదిగొండవాగు వద్ద నీటి ప్రవాహం చూడటానికి ముగ్గురు విద్యార్థులు కాలినడకన వెళ్లి తిరిగి వస్తుండగా వాగులో డైట్ విద్యార్థి కాకి అరవింద్ జారిపడి గల్లంతయ్యాడు. గల్లంతైన విద్యార్థి కోసం రక్షించే క్రమంలో ఇరువురు విద్యార్థులు వాగులో దూకడంతో చిల్ల చెట్ల మధ్యలో ఇరువురు ఇరుక్కు పోయారు. గ్రామస్తులు వారి ఇద్దరినీ రక్షించారు. గల్లంతయిన డైట్ విద్యార్థి కాకి అరవిందు కోసం జాతీయ విపత్తు బృందాలు ముమ్మరంలో గాలింపు చర్యలు చేపట్టారు.

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్, ఆర్డీవో

చీమకుర్తి మండలంలోని ఎర్రగుడిపాడు తొరగుడిపాడు గ్రామాల మధ్య ఉన్న ముదిగొండ వాగులో డైట్ విద్యార్థి గల్లంతయ్యారు అన్న సమాచారంతో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటనకు గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. వాగులో గల్లంతయిన డైట్ విద్యార్థి కాకి అరవిందు కోసం జాతీయ విపత్తు బృందం ముమ్మర చర్యలు చేపట్టారు. చీకటి పడటంతో గాలింపు చర్యలు శనివారం కొనసాగుతాయని జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. కార్యక్రమంలో చీమకుర్తి తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, పోలీస్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన టిడిపి యువనాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన టీడీపీ బూత్ కోకన్వీనర్ నన్నసాని రమేష్ అధ్వర్యంలో కోవిలంపాడుకు చెందిన టీడీపీ యువనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు బెంగుళూరు వచ్చిన ఎమ్మెల్యే ఉగ్రను కోవిలంపాడు గ్రామటిడిపి యువనేతలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా కోవిలంపాడు పంచాయతీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన నాయకులు కోవిలంపాడు గ్రామంలో యాదవబజార్ నందు గతంలో వేసిన సిమెంట్ రహదారి పూర్తిగా దెబ్బతిన్నట్లు అదేవిధంగా పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వారిలో నన్నసాని రమేష్, అరవ వెంకటనారాయణ, అంగిరేకుల నారాయణ, అరవమణి, చిరంజీవి తదితరులు ఉన్నారు.

# నెక్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ వేడుకలు








ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వాలే ధ్యేయంగా 80 సంవత్సరాలక్రితం అక్టోబర్ 24వ తేదీన ఏర్పడిన ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ వేడుకలు ఒంగోలు పరిధిలోని కొప్పోలు రోడ్డులో ఉన్న నెక్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రపంచంలో వివిధ దేశాలు సాధించిన ప్రగతిని, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సాధారణ సభ్యదేశ సదస్సులో ప్రపంచ శాంతి కోరుతూ గాజాలో జరుగుతున్న నరమేధాన్ని ఆపాలని, శాంతి స్థాపనకు ఇజ్రాయిల్, పాలస్తీనా రెండు దేశం సిద్ధాంతాన్ని అంగీకరించాలని తీర్మానం చేయడం జరిగింది. వివిధ దేశ అధినేతలుగా సుమారు 60మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల డైరెక్టర్ డా. కె.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం నేర్పిస్తాయని అందువలన కేవలం తమ పాఠశాల విద్యార్థులేకాకుండా ఇతర పాఠశాలల విద్యార్థులను కూడా ఇటువంటి కార్యక్రమాలకు ఆహ్వానించామని తెలియచేసారు. రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్, మార్కాపురం, నెక్ట్ జెన్ స్కూల్, గుంటూరు, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, సింగరాయకొండ, ఒంగోలులోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయ, సెయింట్ జేవియర్ స్కూల్ విద్యార్థులతో పాటు కొప్పోలులోని నెక్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఈ ఐక్యరాజ్యసమితి మోడల్ జనరల్ అసెంబ్లీలో పాల్గొన్నారు. వారికి జ్ఞాపికలు, సర్టిఫికెట్లు ప్రదానం చేయడం జరిగింది. విద్యార్థులకు ఐక్యరాజ్య సమితి మీద క్విజ్ నిర్వహించారు. డైరెక్టర్ అరవింద, ప్రిన్సిపాల్ డా. ఆర్.ఎల్.వి.రమేష్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శారదారాణి, నవీన్, ఇతర ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు, స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ఇందులో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పిజీ పరీక్ష ఫలితాల్లో శ్రీహర్షిణి విద్యార్థుల ప్రభంజనం



M.Sc (Maths) జి.పుష్పలత - 8.7 | M.Sc (Physics) జి.నాగరాణి-7.8 | M.Sc (Chemistry) కే.హేమ -8.69 | M.Sc (Computer Science) కే.యామిని -8.90

ఒంగోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో జరిగిన పిజీ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈపరీక్షా ఫలితాలలో శ్రీహర్షిణి పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంఎస్‌సీ కెమిస్ట్రీ విభాగంలో కొల్లి హేమ, సిహెచ్.మహిత 8.6/10తో యూనివర్సిటీ ప్రథమ స్థానాన్ని సాధించారు. 48 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా వారిలో 43 మంది ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించారు. ఎంఎస్‌సీ ఫిజిక్స్ విభాగంలో గుంటుపల్లి నాగరాణి 7.84/10తో యూనివర్సిటీ ప్రథమ స్థానాన్ని, రావులపల్లి మౌనిక 7.63/10 తో రెండవ స్థానాన్ని సాధించారు. ఎంఎస్‌సి కంప్యూటర్ విభాగంలో కె.యామిని 8.9/10తో ప్రథమస్థానాన్ని, కె.వెంకటకీర్తి 8.79/10తో ద్వితీయ స్థానాన్ని సాధించారు. కంప్యూటర్స్ విభాగంలో 65మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా వారిలో 64మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఎంఎస్‌సి గణిత విభాగంలో గోకతోటి పుష్పలత 8.76/10తో ప్రథమ స్థానాన్ని, తుళ్ళి బల్లి సంపత్, 8.6/10తో ద్వితీయ స్థానాన్ని సాధించారు. గణిత విభాగంలో 30మంది పరీక్షకు హాజరుకాగా వారిలో 29మంది ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాలచైర్మన్ గోరంట్ల రవి కుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పరిధిలో పిజి క్లాసులను క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులు నిర్వహిస్తూ ఉన్న ఏకైక కళాశాల శ్రీ హర్షణీ అని తెలియజేసే తెలియజేశారు. అందుకే ప్రతి సంవత్సరం యూనివర్సిటీలో అత్యధిక మంది శ్రీహర్షణీలో చేరుతుంటారని తెలియజేశారు. పీజీ చేరిన విద్యార్థులకు కూడా ప్రాంగణ నియామకాలను నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణీ తెలియజేశారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్‌దాది ఆంజనేయులు, అధ్యాపక సిబ్బంది సుబ్బారావు, బాబు సార్, సలోమన్, రవి కాంత్ రెడ్డి, క్యాంపస్ ఇంచార్జ్ ప్రతాప్, ధిరీష్, శివకుమార్, ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



## పంగులూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్‌పోలియో

పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా పోలియోను నివారించేందుకు రోటరీ క్లబ్ కృషి చేస్తుందని పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. అంతర్జాతీయ పోలియోదినోత్సవం సందర్భంగా శుక్రవారం పంగులూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ, భారతదేశంలో పోలియోను పూర్తిగా నిర్మూలించేందుకు రోటరీ క్లబ్ విశేషమైన కృషి చేసిందని చేసిందని డాక్టర్ వీరనారాయణ అన్నారు. సీపీ ఏం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ, సేవా రంగంలో రోటరీ క్లబ్ పాత్ర ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. అనంతరం పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు కోశాధికారి షేక్ కాలేషావలి, క్యాంప్ ఇంచార్జి చిలుకూరి వీరరాఘవయ్య, రోటరీ సభ్యులు చిలుకూరి ప్రసాద్ నాయుడు, గుర్రం ఆంజనేయులు, సీపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, ఏఎన్ ఎం ఎస్తేరురాణి, వైద్య సిబ్బంది అంజమ్మ, జే.సంధ్య, సిహెచ్.లక్ష్మీరాజ్యం, తల్లిదండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో అనిల్‌కుమార్ (పండు ) దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా టీ ఎన్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ (పండు),సురేఖ దంపతులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిరుమలలో కార్తీకమాసం సందర్భంగా వేకువజామున ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అభిషేకంలో, స్వామివారి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు

### నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎస్సై కృష్ణపావని



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో వాగులు చెరువులను శుక్రవారం ఎస్ఐ కృష్ణ పావని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాగులు వంకలు వద్ద భద్రత చర్యలను చేపట్టారు అని అన్నారు అనంతరం ఆమె వర్షాల కారణంగా ఆవుల్లో నీటిమట్టం పెరగడంతో స్థానిక పరిస్థితులను సమీక్షించారు. ప్రజలు వాగులు దాటి ప్రయత్నం చేయరాదని సూచించారు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీసులు తెలియజేయాలని అన్నారు.

## సజ్జ పైరును జైనులుద్దీన్ పరిశీలన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నాలుగు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకి మండలంలో పి.రాళ్లపల్లిలో పూర్తిగా నష్టపోయిన సజ్జ పంటను వ్యవసాయ సహాయ సంచాలకులు జైలాద్దీన్ తో కలిసి మండల పార్టీ అధ్య క్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు ఆధ్యక్షులు కీసరి రమణా రెడ్డి, పిఎసియస్ డైరెక్టర్ సలోమాన్‌రాజు, మండల క్లస్టర్ ఇంచార్జి మీనిగ కాశయ్య, మండల టీడీపీ నాయకులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శిల్ప, సచివాలయ సిబ్బంది యాష్మిన్, రైతులు కోటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

### ఎన్నారై నెప్పల దంపతులను సన్మానించిన కాలనీవాసులు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మద్దిరాలపాడు గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రవాస భారతీయులు నెప్పల సుబ్బారాయుడు శారదా దంపతులు స్పష్టం చేశారు. స్వదేశం నుండి స్వగ్రామమైన మద్దిరాలపాడుకు వచ్చిన నెప్పల సుబ్బారాయుడు శారద దంపతులను గ్రామానికి చెందిన నెప్పల సుబ్బారాయుడు శారదకాలనీ వాసులు బత్తుల ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలసి అభినందనలు తెలియజేశారు. శాలువా కప్పి సన్మానించి పూలబోకే అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల ప్రసన్న మాట్లాడుతూ నిలువ నీడ లేక తమ కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో తమ గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు నెప్పల సుబ్బారాయుడు శారద దంపతులు 126 కుటుంబాలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. వారి అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ప్రవాస భారతీయుడు నెప్పల సుబ్బారాయుడు మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న పేదలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. తమ స్వగ్రామమైన మద్దిరాలపాడు గ్రామ అభివృద్ధికి తొలి నుండి ఎంతగానో కృషి చేశామని చెప్పారు. అందులో భాగంగానే ఎస్సీలకు 126 గృహాలను నిర్మించి ఇవ్వటం జరిగిందన్నారు. ఇప్పటికీ వారు అదే గృహాలలోనే నివసించడం జరుగుతుందన్నారు. మున్ముందు గ్రామాభివృద్ధికి పేదల కొరకు అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప్పుటూరి రాజశేఖర్, ఎర్రమల నాగేశ్వరావు, బరకం వెంకటేశ్వర్లు, నెప్పల కాలనీవాసులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో ఎక్సైజ్ సురక్ష యాప్‌పై అవగాహన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 17 మద్యం షాపులు మరియు ఒక బార్ యందు ఏపీ ఎక్సైజ్ సురక్ష స్టిక్కర్స్ ను మద్యం షాపుల ముందు అంటించడం జరిగింది మరియు వాటిని మద్యం వినియోగదారులు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ లొ స్కాన్ చేసి వారు కొనుగోలు చేసిన మద్యం సీసా ప్రభుత్వ వారిచే గుర్తింపు పొందిన మద్యం సీసా అవునో కాదో అని తెలుసుకోవచ్చు. ఆ సమయంలో మద్యం షాపుల వద్ద ఉన్న వినియోగదారులకు ఏపీ ఎక్సైజ్ సురక్ష అప్ మద్యం సీసాలు ఎలా స్కాన్ చేసుకోవాలో అవగాహన కల్పించడమైనది. అదే విధంగా సదరు మద్యం దుకాణాలనందు ఎంఆర్పి ధరలు తనిఖీ చేయడమైనది ఆ సమయంలో ఎటువంటి ఎమ్మార్పీ ఉల్లంఘన జరగడం లేదని గుర్తించడమైనది. అదే విధంగా మద్యం షాపులు యజమానిలకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌లో స్కాన్ చేసి మాత్రమే అమ్మకాలు జరుపవలెనని ఎక్సైజ్ సి.ఐ సుకన్య సూచనలు జారీచేశారు. ఈ తనిఖీలలో చీమకుర్తి ఎక్సైజ్ ఎస్సై నగేష్, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.






## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి

### అద్దంకి వైసిపి సమన్వయకర్త అశోక్‌కుమార్

సంతమాగులూరు మేజర్ న్యూస్: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మట్టిలో మాణిక్యాలు లాంటి పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష లాగా కూటమి ప్రభుత్వ చర్యలు ఉన్నాయని అద్దంకి వైసీపీ సమన్వయకర్త చింతలపూడి అశోక్‌కుమార్ విమర్శించారు మండలంలోని పుట్ట వారి పాలెం అడ్డరోడ్డు నందు వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా సభలో అశోక్ కుమార్ పాల్గొని ప్రసంగించారు కార్యక్రమానికి మండల వైసీపీ కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రైవేటీకరణ చేసే ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు మండలంలోని అన్ని గ్రామాలలో కోటి సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని చేపడతామని ఊట్ల నాగేశ్వరరావు అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు ఎర్రం రెడ్డి బ్రహ్మారెడ్డి రాణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో సర్పంచ్ అవినీతి

- సర్పంచ్ వాటా రూ.60 లక్షలు
- షోకాజ్ జారీ చేసిన జిల్లా అధికారులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతిలో జరిగిన ప్రజాధనం దుర్వినియోగంలో ప్రస్తుత సర్పంచ్ దారా రవికిరణ్మయి వాటాగా రూ.60 లక్షలు నిగ్గు తేల్చి,ప్రజాధనం తిరిగి రాబట్టటానికి సర్పంచ్ కు బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేయగా,ఈమేరకు మండల అధికారులు సదరు షోకాజ్ నోటీసును స్వయంగా సర్పంచ్ కు అందచే శారు.గత ప్రభుత్వ 5 సంవత్సరాల పాలనలో భట్టిప్రోలు గ్రామ పంచాయతి నందు జరిగిన రూ. 2.30 కోట్ల అవినీతిపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా సంబంధిత ఆధారాలతో కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులు విచారణ చేసి రూ1.80 కోట్లు దుర్వినియోగం జరిగినట్లు,అందులో 2021నుండి 2024 వరకు మూడు సంవత్సరాలలో గ్రామ సర్పంచ్ అవినీతి వాటా ప్రజా ధనం రూ. 60,09,386 లక్షలుగా నిర్ధారణ చేసి,సదరు డబ్బును తిరిగి రాబట్టుటకు, ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు తేలినందున పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి సర్పంచ్ దారా రవికిరణ్మయి పై ఎందుకు చర్యలు తీసుకోకూడదో కోరుతూ,15 రోజులలో సంజాయిషీ ఇవ్వాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి వారి షోకాజ్ నోటీసు నెం.278/2024/బి1,21 వ తేదీన జారీ చేశారు. సదరు సంజాయిషీ సహేతుకముగా లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోను న్నట్లు షోకాజ్ లో పేర్కొన్నారు.ఈ మేరకు భట్టిప్రోలు మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరణ కోరగా భట్టిప్రోలు గ్రామ సర్పంచ్‌కు జిల్లా పంచాయతీ అధికారి నుండి షోకాజ్ నోటీసు వచ్చిన మాట నిజమేనని, నిబంధనల మేరకు సర్పంచ్‌కు అందచేసి నట్లు ఆయన తెలి పారు. ఇదిలా ఉండగా భట్టిప్రోలు గ్రామ పంచాయ తీలో రూ 1.80 కోట్లు ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు ప్రత్యేక అధికారుల బృందం విచారణలో తేలగా,సదరు అవినీతిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలనలో రూ1.20 కోట్లు అవినీతి జరి గినట్లుగా తెలుస్తున్నది. కాగా ఈ అవినీతిలో ఇప్ప టికే నలుగురు అధికారులు సస్పెండ్ కాగా,షోకాజ్ నోటీ సుల జారీ చేయడం ద్వారా సర్పంచిపై చర్యల కు ప్రభుత్వం ఉపక్రమించింది. మరికొద్ది నెలల్లో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో నిజాయి తీగా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, మంచి పాలకులను తెచ్చుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.



## నిరుపేద కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు.కర్లపాలెం ఎంవిరాజుపాలెం లో నిరుపేద వృద్ధురాలకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఆర్థికంగా, నిత్యవసర సరుకులను, మందులను, బియ్యమును అందిస్తున్న అబ్దుల్ కలాం పౌండేషన్ వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ , గ్రామ ఉప సర్పంచ్ పటాన్ అహ్మద్ బాష, షేక్ కరిముల్లా, షేక్ ఇబ్రహీం, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు విద్యుత్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వేంకటేశ్వర్లు జిల్లా విద్యుత్ సిబ్బంది అప్రమత్తం చేసారు. వచ్చే 5 రోజుల పాటు సిబ్బంది ఎవరికి సెలవలు లేవు అని అందరూ వారి వారి ప్రధాన కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు ఇచ్చారు. అలాగే రైతులకు, ప్రజలందరికి ఈ క్రింది సూచనలు పాటించమని ఒక పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగినది. వర్షాలు, గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదు, రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరుతున్నాము. ముఖ్యంగా స్టార్టర్లు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలు ఎవరు వర్షం, గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదు. తడి చేతులతో స్విచ్ బోర్డ్లు, ఫ్యూజ్లు తాకరాదని కోరారు. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన, స్తంభాలు విరిగి పడిన వెంటనే కంట్రోల్ రూమ్ 9440817491కి ఫోన్ చేసి తెలపాలని లేదా సంబంధిత లైను మెన్‌కి గాని సంబంధిత సబ్ స్టేషన్‌కి గాని వెంటనే తెలియ పరచవలెను అని కోరారు. ఎస్.ఈ కార్యాలయం కంట్రోల్ రూమ్ 944081 7491 / 08592233248 లను సంప్రదించాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వేంకటేశ్వర్లు తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో ప్రపంచ పోలియో దినోత్సవం




అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం, అంబేద్కర్ విగ్రహం,ఆంధ్ర కేసరి విగ్రహం, మీదుగా మున్సిపాలిటీ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణచంద్ర రావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్ సభ్యులు చుండూరి మురళీ సుధాకరరావు, అద్దంకి లేవి ప్రసాద్, చప్పిడి వీరయ్య, పసుపులేటి ఆంజనేయులు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, దివాకర దత్తు, చిన్ని కామేశ్వరరావు, గూడా లక్ష్మీరెడ్డి, డాక్టర్ ఖాజావలి, అంజాద్ భాషా, శివయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 250 దేశాల్లో పోలియోని పూర్తిగా రోటరీ ఆధ్వర్యంలో నిర్మూలన కార్యక్రమం జరిగిందని దీనికి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కూడా సహకరించాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రతిష్టగా తీసుకొని ప్రతి సంవత్సరం పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారిని తరిమి కొట్టిందని, తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలకి రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయించాలని పేర్కొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారి



టంగుటూరు,మేజర్‌న్యూస్: మండలంలోని సూరరెడ్డిపాలెం, వల్లూరు గ్రామాలలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరినాట్లు వేసిన పంట పొలాలను వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వల్లూరు, సూరారెడ్డిపాలెం గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వర్షపు నీట మునిగి ఉన్న వరి పైరును పరిశీలించారు. టంగుటూరు మండల అక్టోబరు మాసం సాధారణ వర్షపాతం 305.6 మి.మీ కాగా ఇప్పటికే 270.8 మి.మీ వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో సాగు అయిన పంటల వివరాలు వరి 54.21, మినుము 1.61, మిరప 2.42, కంది 0.80, అలసంద 0.80లు ప్రాథమిక నివేదిక కింద పై పంటలు ఆయా విస్తీర్ణములలో నష్టపోయి ఉండవచ్చని ఉన్నత అధికారులకు సమాచారం పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పలు సూచ నలు ఇచ్చారు. ఈ వాతావరణానికి పాము పొడ తెగులు వచ్చే అవకాశం ఉందని దాని నివారణకు ప్రోపికోనజోల్ లీటరు నీటికి 1 మి.లీ మందు కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు రోజుల్లో పిచికారీ చేయాలని సూచిం చారు. రైతు సేవా కేంద్రాలలో ఉండే గ్రామ సహాయకులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండి వర్షాలకు పంట నష్టం ఎక్కడ ఉన్నా వెంటనే సమాచారం తెలియజేయాలన్నారు.

## కాశీవిశ్వేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామ జాతీయ రహదారి పక్కన వేంచేసియున్న శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ కాశివిశ్వే శ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు స్వర్ణ వెంకట శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాచన, మూల మంత్ర, రుద్ర ,సర్ప సూక్త,దుర్గా హోవణం, యంత్ర స్థాపన, బింబస్తాపన, పూర్ణహుతి,గోదృష్టి దర్శనం కార్యక్రమాలను నిర్వహించారు.భక్తులు శివనామ స్మరణతో స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో సూరగాని వీర్లంకయ్య, మన్నెం శివ నాగయ్య,ఆలయ కమిటీ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## తీవ్ర గాయాలైన యువకుడి మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సెంటర్లోని ప్రముఖ కిరాణా, జనరల్ స్టోర్ అధినేత మద్దుల భాస్కరరావు కుమారుడు ముద్దుల ఉదయ్ కిరణ్ గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు.బుధవారం ఉదయం కర్లపాలెం సెంటర్ లో ఉదయ్ కిరణ్ ను స్పీడ్‌గా వస్తున్న లారీ ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్యసేవల నిమిత్తం మొదట చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈరోజు ఉదయ్ కిరణ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో తుఫాను ప్రభావంతో నల్లమలలో కురుస్తున్న భారీ వర్షానికి కంభం మండలంలోని రావిపాడు ఎర్రబాలెం బ్రిడ్జి మీదుగా నాలుగు అడుగులు పైన ప్రవహిస్తున్న గుండ్ల కమ్మ వాగు ఈ వరద నీరు మొత్తం చెరువుకు చేరుకుంటున్నాయి. అయితే గుండ్లకమ్మ బ్రిడ్జి దగ్గర పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రజలు ఎవరు కూడా బ్రిడ్జి దాటి రాకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు ద్విచక్ర వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరే కానీ ఇంట్లో నుంచి బయటకు రావద్దని అత్యవసరమైతేనే బయటకు వచ్చి మీ పనులు ముగించుకొని త్వరగా ఇళ్లకు వెళ్లాలని అధికారులు కోరుచున్నారు. చెక్ డ్యామ్‌లు వాగుల దగ్గర తగు జాగ్రత్తలు తీసుకొవాలని ప్రజలకు కంభం ఎస్సై బి.నరసింహారావు తెలియజేశారు.

## అరుణాచలేశ్వర సన్నిధిలో బిజెపి నేత సత్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాం చిన శైవక్షేత్రం అరుణాచలం అరుణాచలే శ్వరస్వామిని మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం దంపతులు శుక్రవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి జరిగిన అభిషేకం పూజలో పాల్గొన్న సత్యం దంపతులు స్వామివారికి అమ్మవారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల సత్యం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పొలాల్లోని నీరును తొలగించాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి, మిరప రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కర్లపాలెం మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ తెలిపారు. కర్లపాలెం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పొలాలలో అధికంగా చేరిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. వర్షాలు ఆగిని తరువాత ఏకరంకు యూరియా 30 కిలోలు,15 కిలోల పొటాషియం వంటి ఎరువులు వాడాలన్నారు.అధిక వర్షాల వలన తెగుళ్లు వచ్చే అవకాశాలు వచ్చే అవకాశం ఎక్కువ ఉందని వారు దగ్గరలో ఉన్న వ్యవసాయ అధికారులు ను సంప్రదించి తగువిధంగా మందులు పిసికారి చేయాలని ఆయన తెలిపారు.




## ప్రభుత్వ తీరును ప్రశ్నించాలి : కరణం వెంకటేష్

చీరాల, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ తోపాటు ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్ ను శుక్రవారం చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రశ్నించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానబంధు విభాగాల అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రైతుల సమస్యల పరిష్కారమే నా ధ్యేయం: ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలోని నాగరాజుపల్లి గ్రామ రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యకు పరిష్కారం లభించింది. రైతులు తమ భూముల పరిమితులు, సరిహద్దుల విషయంలో ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు స్వయంగా ముందుకు వచ్చి సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసి, ఆ ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో, చుక్కల భూముల సరి చేయించిన భూసర్వే పత్రాలను నాగరాజుపల్లి గ్రామ రైతులకు ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ 'రైతు కష్టపడితేనే దేశం ఎదుగుతుంది. ప్రతి రైతు న్యాయం పొందే వరకు నా పోరాటం కొనసాగుతుంది' అని తెలిపారు. చుక్కల భూముల సమస్యను ఎన్నేళ్లుగా ఎదుర్కొంటున్నామని మా సమస్యను గుర్తించి ఎమ్మెల్యే ఏలూరి వ్యక్తిగతంగా పట్టించుకొని తక్షణ చర్యలు తీసుకోవడం వల్లే ఈ సమస్యకు పరిష్కారం దొరికిందని గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా, పర్చూరు నియోజకవర్గంలో భూమి వివాదాలు, సర్వే సమస్యలు, సాగునీటి కష్టాలు వంటి అన్ని అంశాలను పరిగణంలోకి తీసుకుని వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.



## 125 మందికి రూ.75 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 125 మంది లబ్ధిదారులకు రూ.75 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొనే వైద్య అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పేదల ఇంటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** సంకల్పించిన విధంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల కలల ఇళ్లు నిర్మించడంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున గృహ నిర్మాణం చేపట్టిందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఒప్పించి ఇండ్ల నిర్మాణానికి రీసర్వే కి కృషి చేశారన్నారు. ప్రజలకు మేలు చేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గృహనిర్మాణ పనుల్లో కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. అర్హులందరినీ నిబంధనల మేరకు ఎంట్రీ చేయడం ద్వారా ఎటువంటి లోపాలు లేకుండా ప్రగతి సాధించవచ్చని అన్నారు. నాణ్యతతో కూడిన ఇళ్లు నిర్మిస్తేనే పేదల కల నిజమవుతుందన్నారు. సమీక్షా సమావేశంలో హౌసింగ్ డిఈ షేక్ ఖాదర్‌వలీ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థిని

**మొదటి పేజీ తరువాయి** తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ స్వామి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు తీవ్ర అనారోగ్యానికి గురైన 30 మందికి పైగా అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేక చొరవతో కార్పొరేట్ ఆస్పత్రులలో మంత్రి వైద్యం చేయించి వారి ప్రాణాలు కాపాడారు.

# ఒంగోలులో అధికారుల విస్తృత పర్యటన

**వర్షం ప్రభావిత ప్రాంతాల్లో జేసి, ఆర్డీవో, మేయర్, కమిషనర్, తహసీల్దార్‌ల పరిశీలన**

**పునరావాస కేంద్రానికి రెండు కాలనీల ప్రజలు తరలింపు**

**వర్షపు నీరు బయటకు పంపే పనిలో నిమగ్నమైన అధికార యంత్రాంగం**


ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా ప్రభావితమైన కాలనీలలో అధికారులు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. వర్షం కారణంగా నీరు చేరిన కాలనీలలో పరిశీలన చేశారు. వర్షం నీరు బయటికి పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ పిన్నిక మధుసూదన్ లు పర్యటనలో పాల్గొన్నారు. నల్లవాగు పొంగి 18వ డివిజన్ చెరువుకొమ్ముపాలెం సమీపంలో ఉన్న జగజ్జివన్ రావు కాలనీ, న్యూ అంబేద్కర్ కాలనీలో ఇళ్లలోకి నీరు రావడంతో అధికారులు అక్కడికి చేరుకున్నారు. కాలనీ వాసులతో మాట్లాడారు. గురువారం రాత్రి అంతా ఎడతెరిపిలేని వర్షం కురవడంతో కాలనీలకు సమీపంలో ఉన్న నల్లవాగు పొంగి ఆ రెండు కాలనీలను నీరు చుట్టుముట్టింది. జెసిబి ల సాయంతో వర్షపు నీటిని బయటికి పంపే చర్యలను అధికారులు ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ రెండు కాలనీలలో ఉన్న ప్రజలను శుక్రవారం ఉదయం చెరువు కొమ్ముపాలెం సమీపంలో ఉన్న ఫ్యాక్టరీలో ఉంచారు. అక్కడ వసతులు సక్రమంగా లేకపోవడంతో శుక్రవారం సాయంత్రం నగరంలోని భాగ్యనగర్ రెండో లైన్లో ఉన్న సరస్వతి కాలేజీలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి దాదాపు 200 మంది ప్రజలను అక్కడికి ప్రత్యేక బస్సుల్లో తరలించారు. మరో రెండు రోజులు పాటు తీవ్ర వర్షం వస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో రెండు కాలనీల ప్రజలను పునరావాస కేంద్రంలోనే ఉంచుతామని







తహసిల్దార్ మధుసూదన్ తెలిపారు. పునరావాస కేంద్రంలో ఉన్నవారికి భోజనం, ఇతర వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది పునరావాస కేంద్రంలో ఉన్న బాధితుల వివరాలను నమోదు చేసుకున్నారు. చెరువుకొమ్ముపాలెం, పెళ్లూరు ప్రాంతాల్లో ఉన్న చెరువులు నిండి కల్వర్టులు వద్ద నీరు నిలవడంతో కచ్చా కాలువలు తవ్వి ఆ నీటిని బయటికి పంపించే ఏర్పాటు చేశారు. నగరంలోని ధారా వారి తోట, భాగ్యనగర్ ప్రాంతాల్లో కార్పొరేషన్ కమిషనర్ పర్యటించి ఆయా ప్రాంతాలలో డ్రైనేజీలు బ్లాక్ కావడంతో జెసిబిల సాయంతో కాలవలను శుభ్రం చేయించారు. వర్షం కారణంగా నీరు నిలిచిన ప్రాంతాలలో నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యటించి, నీటిని బయటకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో వర్షం కురవలేదు. దీంతో గత ఐదు రోజుల నుండి భారీ వర్షాల కారణంగా ఇబ్బంది పడ్డ నగరవాసులు కాస్త ఉపశమనం పొందారు. అధికార యంత్రాంగం వెంట టిడిపి నగర అధ్యక్షులు బందారు మదన్, కార్పొరేషన్ ఇంజనీర్ యేసయ్య, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్వైజర్ ఎన్.పిచ్చయ్య, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.





## డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ 24వ బ్రాంచ్ ప్రారంభించిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని డీమార్ట్ పక్కన నూతనంగా డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ 24వ నూతన బ్రాంచ్‌ను శుక్రవారం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ముందుగా నిర్వాహకులు ఎంపికి సాదర స్వాగతం పలికారు. అనంతరం హాస్పిటల్‌ను ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మేక, డాక్టర్ రమ్య సంపత్, డాక్టర్ ప్రతాపరెడ్డి, సిద్దా హనుమంతరావు, నయిమతులా బాషా, ఆత్మకూరు బ్రహ్మయ్య, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పాత నేరస్థుల కదలికలపై నిఘా పెంచాలి: ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. శుక్రవారం ఉదయం సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో స్టేషన్లో జరుగుతున్న పరిపాలనా, దర్యాప్తు కార్యకలాపాలు, సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిసర పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు. ప్రాపర్టీ కేసులకు సంబంధించిన నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దొంగతనాలు, మోసాలు, చోరీలు వంటి నేరాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వాటి నియంత్రణకు మరింత సమర్థవంతమైన వ్యూహాలను రూపొందించాలని సూచించారు. దొంగతనానికి గురైన సొత్తును రికవరీ చేసే విషయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. సాంకేతిక ఆధారాలు, సాక్ష్యాల సేకరణలో మెళకువలను పాటించాలని, దర్యాప్తులో నూతన పద్ధతులను అవలంభించాలని తెలిపారు. స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, కేసుల



దర్యాప్తు విధానాలు, సాంకేతిక వినియోగం, క్షేత్రస్థాయిలో నిఘాపై కూడా వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సవాళ్లు, దర్యాప్తులో ఎదురయ్యే సమస్యలపై ఆరా తీశారు. కేసులు వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిసిఎస్ పియస్ నేరాలకు సంబంధించిన నిజమైన సవాళ్లను ఎదుర్కొనే దర్యాప్తు కేంద్రంగా పనిచేయాలని, అధికారులు రాజీలేని ధోరణిలో, పకడ్బందీగా దర్యాప్తు చేసి, నేరాలకు పాల్పడిన వారికి తప్పకుండా శిక్ష పడేలా చూడాలన్నారు. ఎస్పీ వెంట సిసిఎస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సై వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# పొంగి పొర్లుతున్న రహదారుల వద్ద అధికారులు అప్రమత్తం




టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు, అనంతవరం గ్రామాలలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన రహదారులు మునిగి పోవటంతో ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తమయ్యారు. మండలంలోని అనంతరం గ్రామంలో భారీ వర్షాల కారణంగా అనంతవరం, వెలగపూడి రహదారుల మీదుగా మీరు పొంగి పోరాటంతో జిల్లా పంచాయతీ అధికారి యం, వెంకటేశ్వరరావు అనంతవరం గ్రామాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అనంతవరం, వెలగపూడి రహదారి ద్వారా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామం, టంగుటూరు గ్రామాల మధ్య రహదారి మునిగిపోవడంతో ఆలకూరపాడు గ్రామస్తులు టంగుటూరికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడడంతో మండల తహసిల్దార్ గుండ్లతోటి ఆంజనేయులు రోడ్డును పరిశీలించి జెసిపి ద్వారా నీటిని మళ్ళించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వాణిశ్రీ రహదారి మీద ప్రవహిస్తున్న నీటి వాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవసేనకుమారి, ఈఓఆర్డి రామసుబ్బారావు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## పర్చూరులో పోలియోపై అవగాహన ర్యాలీ

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు రోటరీ క్లబ్ సభ్యులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులతో ప్రపంచ పోలియో రహిత సమాజానికి పిలుపు నందించే విధంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పర్చూరు బొమ్మల సెంటర్లో మానవహారం ఏర్పరచి, పలువురు సభ్యులు పోలియో రహిత సమాజం గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, నాగభైరు శ్రీనివాసరావు, కోట హరి ప్రసాదరావు, సభ్యులు పాబోలు ఉదయభాస్కర్, కె ఎస్ ఆర్ కే ప్రసాద్, పాబొలు వెంకన్న, పోలిశెట్టి చంద్రశేఖర రావు, మున్నంగి వెంకట సుబ్బయ్య, కారుమూడి సుబ్బారెడ్డి, ఆరోగ్యశ్రీ సిబ్బంది, సూపర్వైజర్ సుధాకర్, ఆశా వర్కర్లు, పారామెడికల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## నిశ్చితార్థ వేడుకలో కృష్ణకిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో చీతిరాల కళ్యాణ మండపంలో సూరం మల్లికార్జున రెడ్డి , రామారెడ్డి కుమార్తె నిశ్చితార్థం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని కాబోయే నూతన వధూవరులు లిఖితా రెడ్డి, కిషోర్ రెడ్డిలను ఆశీర్వదించారు. వీరితోపాటు డిఈ సుబ్బారెడ్డి, రామచంద్రా రెడ్డి, గోడి ఓబుల్ రెడ్డి, బద్రి నాగేశ్వరరెడ్డి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# బాలసదన్‌ను ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలసదన్‌ను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, గిద్దలూరు తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్, మండల తాహసిల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి అక్కడి పరిస్థితులపై విచారణ వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాలసదన్ బిల్డింగ్ పాతది అవటంతో పరిస్థితిని అంచనా వేయుటకు, పై అధికారులు చేసిన ఈ ఆకస్మిక తనిఖీలో పలు లోపాలు వెలుగు చూశాయి. వాన నీటితో తడిసిన సీలింగ్ గోడలు, కరెంటు బోర్డులు, వాన నీళ్ళు పడటానికి రూములలో పెట్టిన బకెట్లు దర్శనమిచ్చాయి. కరెంట్ షాక్ సర్క్యూట్ జరగడానికి ఎంతో ఆస్కారం ఉన్నదని అధికారులు అభిప్రాయ పడ్డారు. ఏమైనా ప్రమాదం జరిగితే నివసిస్తున్న బాలికలకు ,సిబ్బందికి అపాయము కలిగే పరిస్థితి ఉన్నదని, ఈ విషయములను వారి పై అధికారులకు తెలియజేసి, తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా బాలసదన్ సిబ్బందిని అధికారులు ఆదేశించారు. ఈ వానలు మరొక నాలుగు రోజులు కురుస్తాయని వార్తలు వస్తున్న సమాచారంతో బాలికలకు తగిన రక్షణ చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాల సదన్ సూపరెండెంట్ ఎస్. రూఫ్సీ రాణి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, బాలికలు పాల్గొన్నారు.



## దేవాంగపురిలో నిరాశ్రయులకు అన్నదానం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవాంగపురి పంచాయతీలోని బట్ల వెంకట సుబ్బారావు కాలనీలో భారీ వర్షాలకు నీరు ఇళ్లలోకి చేరడంతో ఆ ప్రాంత వాసులు శుక్రవారం నిరాశ్రయులయ్యారు. గ్రామంలోని బట్ల మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 80 మంది నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు సిద్ది వెంకట బుచ్చేశ్వర మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ఈ ప్రాంత వాసులునిరాశ్రయులవుతున్నారని, లోతట్టు ప్రాంతం కావడంతో ఇళ్లల్లోకి నీళ్లు చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాని వివరించారు. త్వరలోనే నిర్మాణం చేపడతామని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు, పంచాయితీ సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాస్టర్ కామ రాజు, ఉపాధ్యాయులు పింజల శ్రీనివాసరావు, సురేష్, గుత్తి పరంజ్యోతి పాల్గొన్నారు.



## వివాహ మహోత్సవంలో కృష్ణ కిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విట్ట సుబ్బరత్నం కళ్యాణ మండపంలో యక్కులూరి శ్రీనివాసరెడ్డి, సులోచన కుమార్తె వివాహం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని వధూవరులు నందిని, వెంకటేశ్వర రెడ్డిలను ఆశీర్వదించారు. వీరితోపాటు దప్పిలి కాశిరెడ్డి, గంటా క్రిష్టారెడ్డి, శివారెడ్డి పట్టణ నాయకులు తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## రైతు కష్టం తుపాను పాలు




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకి ముందుగా సీజన్లో వేసిన సజ్జపంట నేలపాలు అయిందని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండల కేంద్రంలో సజ్జపంట కంకులు పొలాలలో దాచుకున్న మండేలుపరిశీలించిన అనంతరంవారు మాట్లాడుతూ మండలంలో వెదుల చెరువు, రాళ్లపల్లి, పందవ ,పూలి కుంట్ల, మొటుపల్లి, వెలిగండ్ల తదితర గ్రామాల్లో వేదాదికి 980 హెక్టార్లు సద్దపంటను రైతులు పండించేవారు ఈ వారంలో కురిసిన వర్షానికి దాదాపు 80 ఎకర్లు సజ్జకంకులు తడిసి మొలకలు రావడంతో పంట మొత్తం నష్టం వాటిల్లిందని వారన్నారు. మూడు నెలల పంట కదా అని రైతులు ప్రతి ఒక్క సంవత్సరం సజ్జ, కంది జాయింట్గా వేస్తున్న క్రమంలో కోసుకునే సమయంలో, కోసిన తర్వాత అకాల వర్షాలకు నష్టపోవలసి వస్తుందని వారన్నారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించడానికి పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని వారు అన్నారు. పరిశీలనలో రైతు బత్తుల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



## వైభవంగా వీర్ల అంకమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరులోని రజక కాలనీలోని కన్నెల్ల వంశస్తులు, ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోతురాజు స్వామి సహిత వీర్ల అంకమ్మతల్లి, శ్రీ పోతురాజు కలశ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు మూడు రోజుల నుండి ప్రారంభమై శుక్రవారం రోజున విగ్రహ ప్రతిష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేద పండితులైన బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ దుర్గా కుల నగేష్ శర్మ బ్రహ్మత్వమున వేద మంత్రోచ్ఛరణల మధ్య విశేషంగా పూజలు సాగాయి. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## బాలసుందరిదేవిని దర్శించుకున్న ఏలూరి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీక మాసం సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆలయానికి చేరుకున్న డాక్టర్ ఏలూరికి ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ ఏలూరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కె.పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున రావు, బిజెవైఎమ్ ఐటీ విభాగం రాష్ట్ర కన్వీనర్ జివి రెడ్డి, బిజెవైఎమ్ మండల అధ్యక్షులు బత్తుల పాలంకయ్య, త్రిపురాంతకం పట్టణ అధ్యక్షులు అన్నా గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## కాలువ కట్ట ఆధునీకరణ పనులు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం చెరువుకు డొక్కలవాగు నుండి నీరువచ్చే కాలువకట్ట ఆధునీకరణ పనులను నీటిసంఘం అధ్యక్షుడు తోటరామయ్య అధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. ఇటీవల జాతీయ రహదారి అదేవిధంగా బికెవి గ్రీన్ ఫీల్డ్ నిర్మాణం సందర్భంగా వాహనాల రాకపోకలకు వీలుగా కాలువకు అడ్డుగా మట్టివేయడం అంతేకాకుండా కాలువలో చెట్లు పిచ్చిమొక్కలు పెరగడం వలన డొక్కలవాగు నుండి చెరువుకు నీరు సక్రమంగా రాకపోవడంతో ప్రొక్లైనర్ పెట్టి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కాలువ ఆధునీకరణ పనులను మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పలువురు నాయకులు పరిశీలించి డొక్కలవాగు నీరు చెరువుకు సక్రమంగా వచ్చేవిధంగా చూడాలని అదే విధంగా కాలువకట్టను మరింత ఆధునీకరణ చేసేందుకు ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరుకు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట రామయ్య, బొబ్బూరి రమేష్, చెరుకుపల్లె వెంకటరెడ్డి, మహబూబ్ బాషా, రవి తదితరులు ఉన్నారు.

## బస్సు ప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లా చిన్నటేకూరు గ్రామ సమీపంలో జరిగిన బస్సు ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని వైసిపి మార్కాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకట రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నేత జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ బస్సు దగ్ధమైన ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ఈ ప్రమాదానికి కారకులైన వారిని కఠిన శిక్ష విధించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి నేత జంకె వెంకటరెడ్డి సూచించారు.

# అకాల వర్షం అధికారుల సుడిగాలి పర్యటన





కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలో గత రాత్రి అకాల వర్షం కురియడంతో మండల అధికారుల బృందం తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, ఎంపిడిఓ యస్.సత్యం, ఎస్ఐ జె.నాగరాజులు డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యలతో కలసి శుక్రవారం మండల పరిధిలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అన్ని బ్రిడ్జిలు, ప్రాంతాలను సుడిగాలి పర్యటన చేసి ప్రజలకు అవగాహన కలిగించేలా అక్కడ సిబ్బందిని అప్రమత్తం చేసి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్వారక చర్ల పొదలకుంటపల్లె నడుమ ప్రవహించే నల్లవాగు, అలాగే సూరావారిపల్లి బాలినేనిపల్లి గ్రామాల సమీపంలో ప్రవహించే పులి వాగు, అల్లినగరం వైపు నుండి వచ్చే మదవ వాగు అన్నింటిని స్వయంగా వెళ్లి ఎన్ని అడుగుల మేరా ప్రవహిస్తుందో ప్రవా హాన్ని పరిశీలించి, ప్రతి బ్రిడ్జి వద్ద వాగు వద్ద, మహిళా పోలీస్, రెవిన్యూ సహాయకులు, సివిల్ కానిస్టేబుల్, పంచాయతీ మరియు రెవిన్యూ సిబ్బం దిని కాపలాగా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ, పై అధికారులకు సమాచారం అందిస్తూ ఉన్నారు. పగలంతా కొంతమేర వర్షం ఉపశమనం కలిగించినా, వాగుల వద్ద ప్రవాహం ఉధృతి ఉద యానికి, సాయంత్రానికి తేడా ఉన్నప్పటికీ, రాత్రికి తిరిగి ఎడతెరిపి లేకుండా వర్షం పడితే, వాగులు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉన్నందున, సాయంకాలం తిరిగి సంఘటన ప్రాంతాలకు వెళ్లి రోడ్డుకు వాగులకు ఇరువైపులా ముళ్ళ కంప వేయి ంచి, సిబ్బందికి అక్కడే ఉండేలా చర్యలు తీసుకో వడం జరిగింది. వీరి వెంట పంచాయతీ కార్యద ర్శులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పత్తి పొలాల్లో నిల్వ ఉన్న నీరును తొలగించాలి

దర్శి, మేజర్‌న్యూస్: భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. అధిక తేమ వలన మొక్కలకు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవని అటువంటి పరిస్థితుల్లో మొక్కలు ఎర్రబడి ఎండిపోతాయని నిల్వ ఉన్న మురుగునీరును తొలగిం చాలని దరిశి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కే సంధ్యారాణి కోరారు. మండలంలోని బసిరెడ్డి పల్లె తానా చింతల కొత్తూరు గ్రామాల్లో రైతులు సాగుచేసిన పత్తి మొక్కజొన్న కంది మిరప పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కెవికె ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి మాట్లాడుతూ పంటలు దెబ్బ తినకుండా రైతులకు పలు సూచనలు సలహాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలియజే శారు. కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి, ఏడిఏ కే.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి రాధ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాల్లో విద్యుత్తు తీగలను తాకవద్దు



దర్శి, మేజర్‌న్యూస్: మూడు రోజుల నుండి వర్షాలు కురుస్తుండడంతో దర్శి విద్యుత్ శాఖ ఈఈ పి.శ్రీనివాసరావు కొన్ని జాగ్రత్తలు సూచించారు. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దని,విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు. చెట్లు కూడా షాక్ కొడతాయని, విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవద్దని, బయట ఉండే లైట్లు నీటిలో తడవకుండా చూసుకోవాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దన్నారు.చిన్న పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలని, ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదని, గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దని, ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు 'డిష్' కనెక్షన్ తీసివేయాలని కోరారు. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని, కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదని ఈఈ శ్రీనివాసరావు కోరారు.



## ఓటర్ల జాబితా నందు చేర్పులు, మార్పులు

దర్శి, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా నందు చేర్పులు, మార్పులు నిరంతరప్రక్రియ అని దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ పేర్కొన్నారు. దర్శిలోని తహశీల్దారు వారి కార్యాలయమ నందు శుక్రవారం అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో దర్శి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి యస్ జాన్సన్ అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటు హక్కు పొందాలని, మరణించిన వారి ఓటు తొలగించాలని తెలిపారు. దర్శి తహసీల్దార్ యమ్.శ్రావణ్ కుమార్ త్వరలో ఓటరు జాబితాతో ఇంటింటి సర్వే జరుగుతుందని అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వారీగా బూత్ లెవల్ ఏజంట్‌లను ప్రతి పోలింగ్ కేంద్ర ములకు నియమిం చవలెనని ఎలక్షన్ కమీషన్ ఆదేశించి నందున అందరు బూత్ లెవల్ ఏజం ట్‌లను నియమించవలసినదిగా కోరియున్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు, అయిదు మండలాల తహశీల్దార్లు, రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంద్ర హాస్పిటల్లో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఉచిత సేవ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ కే.వేణుగోపాల్ రెడ్డి ఆదివారం, సెలవు దినాలలో ఇంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత సేవలు అందజేస్తున్నట్లు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరులోని నరవ రోడ్డులో ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపం ఎదురుగా ఇటీవల ఏర్పాటుచేసిన ఇంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అన్ని రకాల సేవలు అందిస్తున్నారని, అయితే గిద్దలూరు పరిసర ప్రాంతాల్లో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్వేక్షించి, డయాలసిస్ చేసే రోగులు సెలవు దినాలలో ఇబ్బందులకు గురికాకుండా, ఆయన నివాసం ఉంటున్న గిద్దలూరుకు సమీపంలో ఉన్న ఇంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా ఓపీలు అందజేసి, వారికి వైద్య సేవలు అందజేసి ఆదుకోనున్నట్లు తెలియజేశారు. అలాగే సదరు హాస్పిటల్ లో పనిచేయుచున్న డాక్టర్ ఇంద్రసేనారెడ్డి రాయవెల్లూరు, కోలార్, మధురై పట్టణాలలోని క్రిస్టియన్ మెడికల్ హాస్పిటల్‌లో పనిచేసిన అనుభవం కలిగిన నిష్ణాతులు ఉన్నారని, కావున గిద్దలూరు, కొమరోలు పరిసర ప్రాంతాలలోని రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆదివారం,సెలవు దినాలలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు.

## మైనంపాడు డైట్ విద్యార్థి అరవింద్ వాగులో గల్లంతు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని మైనంపాడు కేంద్రంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్ )లో రెండవ సంవత్సరం చదువుతున్న ఛాత్రోపాధ్యాయులు కాకి అరవింద్ ( గిద్దలూరు) 19 చీమకుర్తి మండలం తొర్ర గుడిపాడు ముదిగొండ వాగులో శుక్రవారం గల్లంతు కావడంతో డైట్‌లో విషాదఛాయలు నెల కొన్నవి. డైట్‌లో విద్యను అభ్యసిస్తున్న అరవిందు, చంద్రుడు, స్టాలిన్ లైన ముగ్గురు స్నేహితులు మోటార్ సైకిల్ పై చీమకుర్తి వెళ్తూ ఈ వాగులో అరవింద్ గల్లంతయ్యారు. ముఖ్యంగా వాగులో పడిన చంద్రుడిని రక్షించబోయి అరవింద్ గల్లంతయ్యాడు. చివరికి తోటి విద్యార్థి స్టాలిన్ చంద్రుని బయటకి తీశాడు. చంద్రుడిని రక్షించబోయిన అరవిందు వాగులో గల్లంతు అయ్యాడు. ఏపీ.ఎస్ డిఆర్.ఎఫ్ బృందం పడవలతో గాలింపు చర్యలను శుక్రవారం సాయంత్రం వరకు నిర్వహించారు. అయితే గల్లంతైన అరవిందు ఆచూకీ లభించలేదు. శనివారం మరలా అరవింద ఆచూకీ కోసం ఈ బృందం చర్యలను ప్రారంభించనున్నది. మైనంపాడు డైట్ లో రెండో సంవత్సరం చదువుతున్న తోటి విద్యార్థి అరవింద్ వాగులో గల్లంతయి నేటి వరకు ఆచూకీ లభించకపోవడంతో డైట్ లో అధ్యాపకులు, విద్యార్థులు, లలో విషాదఛాయలు నెలకొన్నవి. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్, డైట్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, సంతనూతలపాడు మండల ఎంఈఓ. డి.వెంకారెడ్డి, డైట్ ఛాత్రోపాధ్యా యులు, తదితరులు డైట్ విద్యార్థి అరవిందు గల్లంతయిన తొర్రగుడిపాడు సమీపంలోని ముదిగొండ వాగు ప్రాంతానికి తరలి వెళ్లారు. సదరు విద్యార్థి అరవిందు ముదిగొండ వాగులో గల్లంతు కావడం సంతనూతలపాడు మండలం మైనంపాడులో విషాదఛాయలు నెలకొన్నవి.



## సజ్జ పైరు మొలకలను పరిశీలించిన సర్పంచ్ సురేష్‌బాబు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రైతుల కష్టానికి నేలపాలు అయిన సజ్జ పంటలిలిరైతులు ఆవేదన చెందుతున్నారని కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు సురేష్ బాబు అన్నారు. ఆరు కాలం పండించిన పంట చేతికి వచ్చిన తర్వాత వర్షం కారణంగా కంకులు మండల్‌లో నీళ్లు రావడంతో కంకులు తడిసి ముద్ద కావడంతో మొలకలు వచ్చిపంట మొత్తం రైతులకు నష్టం జరిగింది. వెలిగండ్ల మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి సజ్జ కంకుల మండేలను పరిశీలించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వవలసిన వెలిగండ్ల మండల వ్యవసాయ శాఖ అధికారులు ఇంతవరకు నష్టపోయిన సజ్జ పంట వేసిన రైతులను పరామర్శించలేదు. వెంటనే రైతుల దగ్గరికి వెళ్లి రైతులకు ధైర్యం చెప్పి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా రైతు నష్టపరిహారం ఇప్పించాలని కనిగిరి నియోజకవర్గ సర్పంచుల సంఘ అధ్యక్షులు తాతపూడి సురేష్ బాబు కోరారు.



## ఆధార్ నమోదును పరిశీలించిన స్పెషలాఫీసర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సీఎస్‌పురం సచివాలయంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆధార్ నమోదుకు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన నమోదు చేయాలని అదేవిధంగా ఆధార్ నమోదుకు సాంకేతిక సమస్య ఉన్నయెడల వెంటనే తెలపాలని ప్రతిరోజూ నిర్దేశిత సమయంలో ఆధార్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించి రోజువారీ నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చిరునామా మార్పు, సవరణలు, కొత్తగా ఆధార్ నమోదు చేసుకునేవారు తగిన ఆధారాలు తీసుకువచ్చి చేయించుకోవాలని ప్రజలకు డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## వెంగమాంబ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం నర్రవాడలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ అమ్మ వారి సన్నిధిలో శుక్రవారం సాయంత్రం గుంటూరు లోని ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతానికి చెందిన కుటుంబం సభ్యులు భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన అర్చ కులు, నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందిస్తూ కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. భక్తులు అమ్మవారి కరుణ కటాక్షం ఎల్లప్పుడూ తమపై ఉండాలని ప్రార్థిస్తూ ఆ పవిత్ర క్షణాలను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. పోలక శ్రీనివాస్, ప్రత్యూష, ఉప్పుగండ్ల వెంకట రమణయ్య, అనూష,వేటింతల మాలకొండ రాయుడు, జయలక్ష్మి, కర్నాటి రాజేశ్వరి, గోగినేని రాజ్యలక్ష్మి, సాయి కృష్ణ, మోహన్ కృష్ణ పాల్గొని వెంగమాంబ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# మత్స్యకారుల వేటకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి




సూర్య ప్రతినిధి బాపట్ల

మత్స్యకారులకు మేలు జరిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. చీరాల మండలం ఈపురుపాలెం రొంపేరు జల సంధి వివాదంపై ఏర్పాటైన కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జల సంధి సమస్యపై చట్ట ప్రకారం, నిబంధన అనుసరించి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ అన్నారు. సి ఆర్ జెడ్ ఉల్లంఘనపై పరిశీలిస్తామన్నారు. జల సంధి భూమికి సంబంధించిన దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి విచారణ నివేదిక ఆధారంగా పరిష్కరిస్తామన్నారు. సర్వేయర్ల క్షేత్రస్థాయిలో సర్వే చేసిన తదుపరి, రెవెన్యూ అధికారులు ప్రాథమిక నివేదిక అందించారన్నారు. జల వనరులు, మైన్స్ అధికారులు, రెవెన్యూ అధికారుల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి పారదర్శకంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. జల సంధి వివాదంపై బుర్లా వెంకట్రావు కోర్టుకు వెళ్లడంతో సదరు వ్యక్తి వాదనను ఒకసారి పరిశీలించాలని న్యాయస్థానం సూచించిందన్నారు. ఈ నేపథ్యంలో సదరు వ్యక్తి వాదనను విచారించాల్సి ఉందన్నారు. రాళ్లను తొలగించడం, డ్రెజింగ్ వర్క్ చేస్తాం, వెంకట్రావు వ్యక్తి వద్ద ఉన్న డికెటి పట్టా విచారించేలా జిల్లా సంయుక్త కలెక్టర్ ను విచారణ అధికారిగా నియమిస్తామన్నారు. సునితమైన ఈ అంశాన్ని త్వరగా పరిష్కరిస్తామన్నారు. మత్స్యకారుల్లో ఖాళీగా ఉన్న యువతకు వృత్తి నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. మంజూరైన ఫిషింగ్ జెట్టి త్వరలో నిర్మించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు మత్స్యకారులకు అన్ని విషయాలలో సహకరిస్తామని, ప్రభుత్వానికి మీరు సహకరించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు. చట్టాలకు లోబడి మెలగాలన్నారు. అధికారులకు సహకరిస్తే మేలు జరిగేలా చూస్తామన్నారు. అనుమతి లేకుండా రాస్తారోకోలు చేయడం, నిరసనలతో ప్రజలకు ఇబ్బంది కలిగించరాదని సూచించారు. ప్రజలకు మేలు చేయడానికే ప్రభుత్వ అధికారులు పనిచేస్తున్నారనే విషయం గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, చీరాల, బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్, గ్లోరియా, మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, జల వనరుల శాఖ ఈఇ మురళి కృష్ణ, పోలీస్ అధికారులు, కమిటీలోని మత్స్యకార నాయకులు, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాళ్లపాడు ప్రాజెక్టు వరద నీటిని ఏ క్షణమైన మన్నేరుకు వదిలే అవకాశం ఉందని ప్రాజెక్ట్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాల వల్ల రాళ్లపాడు రిజర్వాయర్ ఇప్పటికే 85శాతం నిండింది. ప్రవాహాలు ఇలాగే కొనసాగితే 24 గం టల్లో ఎప్పుడైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అందువల్ల ప్రాజెక్టు దిగువున ఉన్న ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం, సింగరాయకొండ మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. మన్నేరు నది పరివాహక ప్రాంతాల వద్దకు వెళ్లవద్దని అధికారులు సూచించారు.

## వాటర్ పొల్యూషన్ పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా రక్షిత మంచినీటి ట్యాంకు ద్వారా పొల్యూషన్ ఏమైనా అయిందా అని అధికార ఆదేశాల మేరకు తూమాడు గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ వాటర్ టెస్టింగ్ పరిశీలించడం జరిగింది అన్నారు. వాటర్ బాగానే ఉన్నట్టు పరిశీలించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే ప్రతి 15 రోజులు ఒకసారి రక్షిత మంచి నీటి ట్యాంకులు కోరినేషన్ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఇప్పుడున్న వాతావరణం కాచి చల్లార్చిన నీటిని త్రాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిదని మరోసారి గుర్తు చేశారు. ఈ వర్షాలు కారణంగా కొత్తనీరు చెరువులు ట్యాంకుల్లో చేరడంతో తద్వారా తాగడంతో రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు.



## తుపాన్ షెల్టర్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ఉలవ పాడు పరిధిలోని తిరుపతి కుంట కాలనీలో నివాసం ఉంటున్న 50 కుటుంబాల్లోని 100 మందిని మన్నేటికోట లోని తుఫాన్ షెల్టర్‌కు రెవెన్యూ శాఖ శుక్రవారం తరలి ంచారు. అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలను కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ పరిశీలించి వారికి అందుతున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి వారికి కావలసిన వైద్య సదుపాయాలు కల్పించాలని డాక్టర్ అనిల్‌కి సూచించారు. అనంతరం మన్నేరును పరిశీలించా రు. సబ్ కలెక్టర్ వెంట తహసిల్దార్ టి.శ్రీనివాసులు ఉన్నారు.



## బిట్రగుంట చెరువును ఎమ్మార్వో పరిశీలన

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో ఉన్న చెరువును ఎమ్మార్వో పి.మురళి శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అదే సమయంలో ఈ మండలంలో కె.బిట్రగుంట గ్రామంలో ఉన్న చెరువు పెద్ద చెరువును నీళ్లు నిండిన పోతున్నాయా పరిశీలించడం జరిగిందన్నారు. అంతేకాక ఈ మండలంలో చిలుకూరు పాడు ఉప్పులపాడు గ్రామంకు పోయే రోడ్డుకు చట్టాల నుండి వర్షపు నిండటంతో రాకపోకలు రహదారులు నిలిచిపోవడం అలాగే చింతలపాలెం గ్రామం నుంచి దావకోడూరు పోయే రహదారి చెప్తా నిండి ఏరై పారుతుంది. శుక్రవారం ఎమ్మార్వో పరిశీలించడం జరిగిందన్నారు. మీరు వెంట వీఆర్వో చైతన్య పాల్గొన్నారు.

## అడివి పంచాయతీ పరిధిలో బహిరంగ వేలం

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి పంచాయతీ పరిధిలోని సూర్యలంక బీచ్ నందు యాత్రి కుల సౌకర్యార్థం ఏర్పాటు చేయు నీడ గొడుగులు, మరి యు సామాన్లు భద్రపరచు గదికి నేడు ఉదయం10 గంట లకు వేలం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. ఈ పాట నందు పాల్గొనుటకు ఆసక్తి గలవారు ముందుగా 25000 రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

## ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ ప్లానింగ్‌పై అవగాహన




బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో హిందూ ఫ్యూచర్ ఇండియా క్లబ్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏపీ అనుసంధానంతో " కెరియర్స్ ఇన్ మేనేజ్ మెంట్ అండ్ సైన్స్ మరియు టెక్నాలజీ అను అంశము మీద శు క్రవారం సెమినారు నిర్వహించినారు. ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కెరియర్ ప్రణాళిక ప్రతి విద్యార్థికి ఎంతో ముఖ్యమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రమాదేవి మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో వృత్తి విద్యా కోర్సులకి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని ఆ కోర్సులలో విద్యార్థులు ప్రావీణ్యత సంపాదించుకొనవలెనని తెలిపారు. ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ ఏపీ ప్రోగ్రాం డైరెక్టర్ ప్రొఫెసర్ ధర్మతేజ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తర్వాత మేనేజ్మెంట్ రంగులోనూ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలోనూ విద్యార్థులకు ఉన్న అవ కాశాలను వివరించారు. ఈ సదస్సులో విద్యార్థు లకు కిస్ ప్రోగ్రామ్ ఏర్పాటుచేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజే శారు. కార్యక్ర మంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడ్ని తల్లికి అప్పగింత: ఎస్ఐ




మార్కాపురం, మేజర్‌న్యూస్: అనంతపురం జిల్లా, రాప్తాడు మండలం కక్కలపల్లి గ్రామం నుండి తప్పిపోయి వచ్చిన బాలుడు పేట. కుమార్ తండ్రి రామకృష్ణ, వయసు 15 సంవత్సరాలు అను అబ్బాయి ఈనెల 24వ తేది ఉద యం 3 గంటల సమయంలో మార్కాపూర్ టౌన్ లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ రజాక్ తీసుకొని వచ్చి మార్కా పురం పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర అప్పగించగా కుమార్ తల్లి పేట లక్ష్మీదేవి ఈ నెల 24వ తేది సాయం త్రం 6 గంటలకు రాగా, లక్ష్మీదేవి రెండవ కుమారుడు కుమార్‌ను పట్టణ ఎస్ఐ సైదుబాబు అప్పగించారు. ఈ సం దర్భంగా తల్లి లక్ష్మీదేవి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తపేట పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు స్టే



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్:

కొత్తపేట పంచాయతీ ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించింది. గురువారం తెల్లప్రోలు నాగేశ్వరరావు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ జరిపి ఎన్నికల ప్రక్రి యను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశి ంచింది. దీనితో ఎలక్షన్ కమిషన్ వెంటనే ఎన్నికలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎన్నికలు జరపవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.గత రెండు రోజులుగా నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగుతున్నా, ఏ అభ్యర్థి కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. ఈలోగా కోర్టు స్టే వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభ్యర్థులు, స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ నేపథ్యంలో మాజీ సర్పంచ్ చుండూరు వాసు తన నామినేషన్ స్వీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులు కోర్టు స్టే ఉన్నందున నామినేషన్లు స్వీకరించలేమని చెప్పడంతో వాసు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర్వులు చూపించాలని లేకపోతే నామినేషన్ తీసుకోవాలని పట్టుబట్టారు. దీంతో పంచాయతీ కార్యాలయం ఎదుట స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ సీఐ నాగభూషణం అక్కడికి చేరుకొని వాసును సముదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం జిల్లా ఎన్నికల సహాయక అధికారి రాజేష్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నిలుపుదల ఉత్తర్వులను చూపించడంతో పరిస్థితి కొంత సద్దుమణిగింది.




## ప్రజా ఉద్యమం పోస్టర్ విష్కరించిన కోన

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 28వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి వ్యతిరేకంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ, ప్రజా ఉద్యమం చేపడుతున్నట్లు శుక్రవారం వైయస్సార్సీపి బాపట్ల నియోజకవర్గం. ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. వైయస్సార్సీపి పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమం పోస్టర్ను ఆవిష్కరించారు. నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ఈ ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, మర్రోపలు కొండల్ రెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, చల్లా రామయ్య, కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముప్పలనేని 92వ జయంతి వేడుకలు



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ ముప్పలనేని శేషగిరిరావు 92వ జయంతి వేడుకలు సూర్యలంక రోడ్ లోని ముప్పలనేని శేషగిరిరావు ఫిల్లింగ్ స్టేషన్లో జరిగాయి. ముప్పలనేని జయంతి వేడుకలు సందర్భంగా దసరా దీపావళి కానుకగా వాహనదారులకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బాపట్ల డిఎస్పి ఆంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా ముప్పలనేని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ముప్పలనేని శ్రీనివాస్, సుమంత్ ,ఇనగంటి గాంధీ ప్రసాదులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ 'బస్సుయాత్ర' పోస్టర్ ఆవిష్కరణ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి నవంబర్ నవంబర్ 12 వ తారీకు వరకు ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు బస్సు యాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈబస్సుయాత్రను జయప్రదంచేయాలని ఏఐఎస్ఎఫ్ కొత్తపట్నం బాలికల వసతి గృహం నందు గోడ పత్రికలు స్థానిక స్ఫూర్తి భవన్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా మూతబడ్డ 4,500 పాఠశాలలను పునప్రారంభించాలని మండలానికి ఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, విశ్వవిద్యాల ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి చెంచు రైతులకు వ్యవసాయ అభివృద్ధిపై శిక్షణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాలోని 20 చెంచుగూడెంలో నుండి 120 మంది,70 మంది పురుషులు50 మంది మహిళల రైతులకు పండ్ల తోటల పెంపకముపై అవగాహన కొరకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం దోర్నాల్లోని బొగ్గరపు సత్యమమ్మ కళ్యాణ మండపంలో ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ నాగరాజు అధ్యక్షతన శుక్రవారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శివ ప్రసాదు పాల్గొని మాట్లాడుతూ చెంచు రైతులకు ఆర్డిటి ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ పండ్ల తోటలు వేసి పెంచుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలోహార్టికల్చ్ హెచ్ఓ సుబ్రహ్మణ్యం, అగ్రికల్చరల్ ఏపీ వెంకటరమణ, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ నాగరాజు, ట్రైనర్ రామకృష్ణ నరసింహులు, టీం లీడర్ వేమయ్య, గంగప్ప గోపాల్, ఆర్‌డిటి సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్ హెల్త్ ఆర్గనైజర్, గ్రూప్ ఆర్గనైజర్, చెంచు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఈ నెల 30 తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారని దేవస్థాన అధ్యక్షులు ఎక్కలి శేషగిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆగమన శాస్త్ర ప్రకారం తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ఏ విధమైన బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారో తిరుమలకు వెళ్ళలేని వారు పొదిలి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాలను వీక్షించి మొక్కలు తీర్చుకోవచ్చున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారుని ఈ బ్రహ్మోత్సవాలు మొదలుకొని చక్రస్నానం,ద్వాదశ ప్రత్యక్షణాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలు నీట మునిగిన పైర్లు

### – ఆందోళనలో రైతులు –



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: అల్పపీడన ప్రభావం కారణంగా రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లోని వంట పొలాలకు వర్షపు నీరు చేరి కుంటను తలపిస్తున్నాయి. గని వానిపాడు,గొట్ల గట్టు, నాయుడుపేట, కాట్రగుంట, పెదారికట్ల, కొనకనమిట్ల గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలలో సాగు చేసిన కంది, ప్రత్తి, బర్లీ పొగాకు పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరి దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. –పొంగిన వాగులు మండలంలోని పేరారెడ్డిపల్లె వద్ద భారీ వర్షం కారణంగా వాగు పొంగి ప్రవహించింది. రోడ్డుపై నుంచి వాగు ప్రవహిం చడంతో కొద్ది పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. కాట్రగుంట సమీపంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కుంట వర్షానికి నిండిపోయింది. వర్షాలు వల్ల బోర్లలో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని రైతులంటున్నారు. ఇదే వర్షం కొనసాగితే పొగనాట్లు, పత్తి పొలాలు ఊరకేత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## వరద బాధితులకు ఆహారం పంపిణీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని గంగమ్మ కాలనీలో నివసిస్తున్న ఎస్టి కాలనీవాసులకు పాస్టర్లు కొత్త పట్నం ఎస్సై వేముల సుధాకర్ చేతుల మీదుగా ఉచితంగా ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అల్పపీడనం కారణంగా గత నాలుగు రోజు లుగా కురిసిన భారీ వర్షాలకు కాలనీ మొత్తం నీటితో నిండిపోయింది. ఇల్లు, పరిసరాలు మొత్తం నీటిమయం కావడంతో వారందరికీ పాస్టర్స్ సర్వేపల్లి సామ్యూల్(మోటు మాల), విజయేందర్ బాబు (కొత్తపట్నం), సురేష్( పాదర్తి) సహకారం అందించారు. భోజనాన్ని కొత్తపట్నం ఎస్సై వేముల సుధాకర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ పాస్టర్స్‌ను వారు చేస్తున్న సేవలను అభినందించారు. ఆపదలో ఉన్న వారికి ఈ రకమైన సహకారం అందించడం చాలా సంతోషదాయకమని తెలిపారు.

## ప్రతి గ్రామపంచాయతీ శుభ్రంగా ఉండాలి

### ఎంపిడివో మహబూబ్‌బాషా



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో ప్రతి గ్రామంలో క్లాపు మిత్రాలు ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న(గార్బేజ్ కలెక్షన్) చెత్త సేకరణ విభజన, తొలగింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్‌బాషా అన్నారు. గురువారం మండలం లోని మరపగుంట్ల గ్రామంలో క్లాప్ మిత్రాలు ప్రతి ఇంటి నుండి సేకరిస్తున్న ( గార్బేజ్ కలెక్షన్ ) చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా పర్యవేక్షించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఆరోగ్యంగా ఉంచడానికి సిబ్బంది సరైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రానైట్ సీనరేజ్ వసూళ్లను ప్రారంభించిన ఏఎంఆర్ సంస్థ

### సమాధానం చెప్పలేక ఒంగోలు ఆఫీస్‌కి వెళ్ళండి అంటున్న ఏఎంఆర్ సంస్థ ఇంచార్జిలు

### నేడు అన్ని విషయాలపై క్లారిటీ రానుంది

చీమకుర్తి, మేజర్‌న్యూస్: గ్రానైట్ సీనరేజ్ వసూళ్ల కొరకు ప్రభుత్వం ఏ ఎంఆర్ సంస్థ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం చీమకుర్తిలో గ్రానైట్ సినరేజ్ వసూళ్లను శుక్రవారం ఉదయం నుంచే ప్రారంభించారు. గ్రానైట్ యజమానులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ఏఎంఆర్ సంస్థ ఇంచార్జిలు ఒంగోలు ఆఫీస్ కి వెళ్ళండి అని చెప్పటం జరిగింది. చీమకుర్తి ప్రాంతంలో 20 పైగా కంకర మిల్లు ఉన్నాయని, కంకర మిల్లులకు ముడి రాయి తీసుకు వెళ్లేందుకు బిల్లులు అవసరం లేదని, మీటింగ్ లో చెప్పారని, బిల్లులు అవసరమైతే ముందే చెప్పండని మేము వాహనాలను ఆపుకుంటామని గ్రానైట్ కంకర మిల్లుల యజమానులు ఏ ఎం ఆర్ ఇంచార్జ్ షేక్ బుడే దృష్టికి తీసుకువెళ్లగా, శుక్రవారం మీటింగ్ జరుగుతుందని, అన్ని విషయాలు చర్చించిన తరువాత శనివారం ఉదయం నాటికి అన్ని విషయాలపై క్లారిటీ వస్తుందని, బిల్లులు మాత్రం తప్పనిసరిగా ఉండాలని, మీకేమైనా విషయాల గురించి తెలుసుకోవాలంటే ఒంగోలులోని ఏఎంఆర్ సంస్థ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుందని ఏఎంఆర్ సంస్థ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి తెలియజేశారు.



## పంట పొలాలలోని నీటిని బయటకు పంపించుకోవాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొత్తపట్నంలోని పంట పొలాలన్నీ నీట మునిగాయి. ఆ మునిగిన పంట భూములను పరిశీలించడానికి మండలంలోని అల్లూరు గ్రామంలో ఆ మునిగిన పంట భూములను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు పరిశీలించారు. శుక్రవారం ఉదయం మండలంలోని అల్లూరు గ్రామంలో వరి పంట పొలాలను సందర్శించా మండలంలోని అల్లూరు గ్రామంలోరు.వర్షపు నీరు పంటపై ఉండటం గమనించారు,వెంటనే నీరుని బయటకు చేరవేయాలని రైతులకు తెలిపారు.సుమారు మండలంలో 720ఎకరాలు వరిపంటను, 900 ఎకరాలలో వేరుశనగ పంటను రైతులు సాగు చేశారని అయితే వేరుశన పంట మొత్తం కోత పూర్తి అయ్యిందని కేవలం 30– 40 ఎకరాలు మాత్రమే మిగిలి ఉండటం వలన ఆయా పొలాల్లో వెంటనే నీరుని బయటకు తీసివేయాలని అలా చేయడం వలన పంటకు ఎటువంటి నష్టం ప్రస్తుతం జరగకుండా కాపాడుకోవచ్చుని తెలిపారు. ఇలాగే వర్షం ఎక్కువగా ఉన్నట్లయితే ప్రాథమిక పంట నష్టం కొరకు నివేదికను పై అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, బి రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి జి కిషోర్ బాబు,రైతులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ వాగుపై ప్రమాదం

### ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిన ఎస్ఐ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం నుండి కంభం వెళ్లే ప్రధాన రహదారిలో బోడిచర్ల గ్రామం సమీపంలోని గుండ్లకమ్మ వాగు వద్ద రోడ్డుపై నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీని కారణంగా రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పరిస్థితిని గమనించిన తర్లుపాడు ఎస్సై,బి.బ్రహ్మనాయుడుఎటువంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా అప్రమత్తమయ్యారు. వెంటనే కానిస్టేబుల్ జనార్దన్ ను ఆ ప్రాంతంలో డ్యూటీకి నియమించారు. రోడ్డుపై నీరు ప్రవహిస్తున్న కారణంగా వాహనదారులు, ప్రయాణికులు అటువైపు వెళ్లకుండా కానిస్టేబుల్ జనార్దన్ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితుల గురించి ప్రజలకు తెలియజేస్తూ, ప్రవాహం తగ్గే వరకు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని సూచిస్తున్నారు. ఎస్సై బ్రహ్మనాయుడు, కానిస్టేబుల్ జనార్దన్ తీసుకున్న ఈ ముందస్తు చర్యల పట్ల స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లకమ్మ వాగు ప్రవాహం తగ్గిన తరువాతే రాకపోకలు పునరుద్ధరించబడతాయని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ మార్గంలో ప్రయాణించవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## వెలుగు వివోప లకు బయోమెట్రిక్ డివైస్‌లు అందజేత



పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక వెలుగు–డిఆర్డిఏ ఆఫీస్ నందు గ్రామసంఘం అసిస్టెంట్లకు బయోమెట్రిక్ డివైస్ ల ను స్త్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ శుక్రవారం అందజేశారు. ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో వెలుగు డిఆర్డిఏ కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ నిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా స్త్రీనిధి నందు ప్రాజెక్ట్ కార్యక్రమాలు పారదర్శకంగా జరగడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీనిధి నుంచి గ్రామ సంఘ అసిస్టెంట్లకు బయోమెట్రిక్ డివైస్ లని అందించడం జరిగిందన్నారు. పొదిలి మండలం నందు 45 మంది గ్రామసంఘ అసిస్టెంట్లకు (వివోఏలకు)అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోపాలకృష్ణ ,స్త్రీనిధి మేనేజర్ సులోచన, ఎల్‌సి నాగభూషణం, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా,సీసీలు రాజయ్య ,దాసు, వెంకటరెడ్డి, అకౌంటెంట్ శ్రీదేవి, గ్రామ సంఘ అసిస్టెంట్లు పాల్గొన్నారు.